ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
గురువారం | 30 జనవరి, 2025 | పేజీలు : 08

## వ్యవసాయ భూముల్లో మట్టి నమూనాలు సేకరణ








కమ్యూనిస్టులను అణిచివేసే

# దురాలోచనలో బిజెపి

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కమ్యూనిస్టులను అంతం చేయాలనే దురాలోచన చేస్తున్నదని, ప్రజల పక్షాన నిత్యం పోరాటాలు నిర్వహించే కమ్యూనిస్టులకు అంతం లేదని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి అన్నారు.బుధవారం సిపిఐ వందేళ్ల వార్షికోత్సవాల సందర్భంగా హనుమకొండలోని ఏకశిలా పార్కు నుండి సిపిఐ జిల్లా సమితి ఆద్వర్యంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం కాకతీయ హరిత హోటల్ లో పార్టీ వందేళ్ల వార్షికోత్సవ సభను నిర్వహించారు.

ప్రజాపక్షం/హనుమకొండ ప్రతినిధి:

(వార్త మెయిన్ పేజీలో)

కమ్యూనిస్టులను అణిచివేసే దురాలోచనలో బిజెపి
అసమానతలు ఉన్నంతకాలం కమ్యూనిస్టులకు అంతం లేదు
సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి
హనుమకొండలో సిపిఐ భారీ ప్రదర్శన, సభ



రూ.65.8కోట్ల అభివృద్ధిపనులకు

# బల్దియా కౌన్సిల్ ఆమోదం



* మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు కౌన్సిల్ సంతాపం
* ఎక్స్ అఫిషియో సభ్యురాలిగా ఎంపి కడియం కావ్య ప్రమాణ స్వీకారం

వివరాలు మెయిన్‌లో...

భూ పరిరక్షణ చట్టాలపై

# అవగాహన సదస్సు

**ప్రజాపక్షం/పాలకుర్తి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్‌రెడ్డి రైతుల సంక్షేమం కోసం తీసుకొచ్చిన భూ భారతి చట్టం భూ హక్కుల పరిరక్షణకు అందరికి ఎంతగానో ఉపయోగపడుతుందని పలువురు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని బృందావన్ గార్డెన్‌లో లిఫ్స్ సంస్థ ఆధ్వ ర్యంలో నిర్వహించిన నియోజకవర్గస్థాయి రైతులకు భూ భారతి చట్టం భూ పరిరక్షణ చట్టాలపై అవగాహన సదస్సును నిర్వహిం చారు.ఈ సదస్సుకు ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అధ్యక్షత వహించగా రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి, ఎమ్మెల్సీ, ప్రొఫె సర్ కోదండరాం, భూ భారతి చట్టం రూప కర్త భూమి సునీల్, నియోజకవర్గ ఇంచార్జి హనుమాండ్ల ఝాన్సిరెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లా డుతూ రైతుల హక్కులు భూ చట్టాలపై అవ గాహన పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ చట్టం ద్వారా భూ రికార్డుల నిర్వహణ సులభతరం అవుతుందని, భూ హక్కుల పరిరక్షణకు ఇది ఎంతగానో సహా యపడుతుందని తెలిపారు. రైతులు తమ భూములపై పూర్తి హక్కులను తెలుసుకోవడం ద్వారా భూ సమస్యలను సమర్థవంతంగా ఎదుర్కొనగలరన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్, ఆయా శాఖల అధికారులు, భూ భారతి కమిటి సభ్యులు, ఆయా గ్రామాల నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## పదిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

### గణపురం ఎస్ఐ రేఖ అశోక్

**ప్రజాపక్షం/గణపురం** : కష్టపడి చదివి పదవ తరగతిలో వందశాతం ఉత్తీర్ణత సాధించాలని విద్యార్థులు కష్టపడి చదివితేనే ఉజ్వల భవిష్య త్తు ఉంటుందని గణపురం ఎస్ఐ రేఖ అశోక్ అన్నారు. తెలంగాణ నార్కోటిక్ బ్యూరో ఎస్పీ పోతరాజు సాయి చైతన్య ఐపీఎస్ జన్మదినం సందర్భంగా కోట గుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం కస్తూర్బా గాంధీ, ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాలల్లో 50 మంది విద్యార్థులకు ప్యాడ్‌లు, పెన్నులు ఇతర సామాగ్రిని ఎస్ఐ రేఖ అశోక్ చేతుల మీదుగా అందజేశారు. అనంతరం విద్యార్థుల సమ క్షంలో కేక్ కట్ చేసి స్వీట్ల పంపిణీ అనంతరం సాయి చైతన్య జన్మదిన వేడుకలు ఘనంగా ని ర్వహించారు.పరీక్షల్లో ఎలాంటి ఒత్తిడి లేకు ండా పరీక్షలు రాసెందుకు సన్నద్ధం కావాలని సూచించారు. కస్తూర్బా గాంధీ పాఠశాల ఎస్ ఓ లావణ్య, ఉన్నత పాఠశాల ఇంచార్జ ప్రధా నోపాధ్యా యులు కే.భరత్ కు మార్, ప్రాథ మిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు దూలం కుమారస్వామి గౌడ్, కోటగుళ్ల పరిరక్షణ కమిటీ సభ్యుల బృందం పాల్గొన్నారు.

ఏడుపాయల్లో మాఘ

# పుణ్య స్నానాలు

లక్షలాది సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్న భక్తులు..
భక్తులకు సౌకర్యాల కల్పనలో విఫలమైన అధికారులు...
దుర్గమ్మను దర్శించుకున్న జిల్లా అదనపు కలెక్టర్ నగేష్



(వార్త మెయిన్ పేజీలో)



**ప్రజాపక్షం/పాపన్నపేట:** ప్రసిద్ధి పుణ్య క్షేత్రమైన ఏడుపాయల వనదుర్గామాత సన్ని ధిలో మాఘ అమావాస్య పురస్కరించుకొని మాఘ స్నానలకు లక్షలాది సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. వచ్చిన భక్తులకు అధికారులు సౌకర్యాలు ఏర్పాటు చేయ డంలో పూర్తిగా విఫలమయ్యారు. బుధ వారం మాఘ ఉత్సవాలను ఆలయ కార్యని ర్వహణాధికారి చంద్రశేఖర్ ప్రారంభిం చారు. అనంతరం మెదక్ జిల్లా జాయింట్ కలెక్టర్ నగేష్ అమ్మవారిని దర్శించుకు న్నారు. అనంతరం ఆలయ పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసా దాలు అందజేశారు. స్నానాలాచరించేం దుకు కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు, హైదరాబాద్, తదితర ప్రాంతాలకు చెందిన దాదాపుగా లక్షలాదిగా భక్తులు వివిధ వాహ నాలలో తరలి వచ్చి మంజీరాలో పుణ్యస్నా నాలా చరించారు. ఏడుపాయల మంజీ రాలో పుణ్య స్నానాలచరిస్తే సకల పాపాలు తొలలగుతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. వనదుర్గాదేవి గర్భాలయంలో వేకువ జామున నే 5 గంటలకు ఆలయ అర్చకులు అమ్మవారికి అభిషేకాలు నిర్వహించి పట్టు వస్త్రలతో ఆధ్యాత్మికత ఉట్టిపడేలా అతిసుంద రంగా ప్రత్యేకంగా అలంకరించి, ప్రత్యేక పూజలు, మంగళ హారతి, పంచామృతాలు, విశేష పూజలు నిర్వహించిన అనంతరం భక్తులకు దర్శనం కల్పించారు.

# నియోజకవర్గానికి రూ.75 కోట్లతో పైలట్ ప్రాజెక్టుగా తీసుకువచ్చాం

నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి



**ప్రజాపక్షం/నర్సంపేట :** బిఆర్ఎస్ ప్రభుత్వం హయంలో నర్సంపేట నియోజకవర్గానికి రూ. 75 కోట్లతో పైలట్ ప్రాజెక్టుగా తీసుకువచ్చామని, వ్యవసాయ యాంత్రీకరణ పథకాన్ని నిలుపుకోలేని అసమర్థులు నేడు గెలిచిన ప్రజా ప్రతినిధులని నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి విమర్శించారన్నారు. నర్సం పేట పట్టణంలోని ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గం రైతుల కోసం రూ. 75 కోట్లతో ఎమ్మెల్యేగా ఉన్నా సమయంలో వ్యవసాయ యాంత్రీకరణ పైలెట్ ప్రాజెక్టును తీసు కురా వడం జరిగిందన్నారు. అందులో రూ. 15 కోట్ల రూపాయలను వ్యవసాయ పరికరాల కోసం రైతులు ఉపయోగించుకున్నారన్నారు. మిగిలిన రూ. 60 కోటు ప్రభుత్వం మారిన తర్వాత రైతులకు వ్యవసాయ పరికరాల కోసం ఖర్చు చేయాలని ఇప్పుడున్న కాంగ్రెస్ వ్యవసాయ శాఖ మంత్రిని, స్థానిక ఎమ్మెల్యేను కోరడం జరిగిందన్నారు. కానీ వారి నుండి ఎలాంటి స్పందన రాక ఆ నిధులు ల్యాప్స్ కావడం జరిగిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయ యాంత్రీకరణ పథకం తీసుకురావడం హర్షనీయమే కానీ నర్సంపేట నియోజకవ ర్గానికి రావలసిన రూ. 60 కోట్లను రాష్ట్రానికి వాడుకోవడం చాలా బాధాకరమన్నారు. ఆనాడు జిల్లా కలెక్టర్ నోడల్ అధికారిగా ఉండగా డీలర్లతోనే కాకుండా డైరెక్ట్ తయారీ కంపెనీలు పాల్గొనే విధంగా ఈ స్కీమును తీసుకురావడం జరిగిందన్నారు. అంత ట్రాన్సురెంట్ గా ఆన్లైన్ టెండర్స్ ద్వారా 50% సబ్సిడీతో రైతులకు వ్యవసాయానికి అవసరమైన పనిముట్ల కొనుగోలు కోసం ఈ స్కీమును తీసుకురావడం జరిగిందన్నారు. ఆనాడు ఈ స్కీము విధివిధానాలను అడ్డుకున్న కాంగ్రెస్ నాయకులు నేడు అదే విధానాన్ని అవలంబించడాన్ని కాంగ్రెస్ నాయకులు ఆత్మ విమర్శ చేసుకోవాలన్నారు.

## బిసి రాజకీయ యుద్ధభేరిని విజయవంతం చేయాలి

**ప్రజాపక్షం/ నర్సంపేట :** బిసి రాజకీయ యుద్ధభేరిని విజయవంతం చేయాలని బిసి పవర్ రాష్ట్ర అధ్యక్షులు ఆబోతు రాజు యాదవ్ అన్నారు. నర్సంపేట పట్టణంలోని శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయం వద్ద బీసీ రాజ కీయ యుద్ధభేరి ప్ర చార రథాలను జెండా ఊపి బీసీ పవర్ రాష్ట్ర అధ్యక్షులు ఆబోతు రాజు యాదవ్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజు యాదవ్ మాట్లాడుతూ హలో బిసి చలో వరంగల్.. కార్యక్రమాన్ని అన్ని కుల సంఘాల నాయకులు కంకణభద్రులై ప్రతి ఒక్కరికి ఇదే పిలుపుగా భావించి రావాలని, బిసి మేధావులు బీసీ సంపన్నులు, సాకారాన్ని అందించాలన్నారు.ఈ సభ విజయవంతం చేసి మన ఐక్యతను చాటాలి అన్నారు. బిసి కులాల ఐక్యవేదిక రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ ఫైండ్ల గగన్ కుమార్, గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పంజాల రాజు గౌడ్, బీసీ పవర్ యువజన విభా గం జిల్లా ప్రతినిధి గట్టు నాగరాజు పటేల్, పద్మశాలి సంఘం ప్రతినిధి తదితరులుపాల్గొన్నారు.

## గద్దర్‌పై కాంగ్రెస్ ప్రభుత్వం కపట ప్రేమ

గూడూరు సందీప్



**ప్రజాపక్షం/ నర్సంపేట :** గద్దర్‌పై కపట ప్రేమ చూపిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వమని బిజెపి పార్టీ పట్టణ అధ్యక్షుడు గూడూరు సందీప్ అన్నారు. బుధవారం నర్సంపేట పట్టణ కేంద్రంలోని అమరవీరుల స్థూపం దగ్గర భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 28న కాంగ్రెస్ పార్టీ నాయకులు మొండి వైఖరితో, అసమర్థ పాలన, కేంద్ర హోం సహాయక శాఖ మంత్రివర్యులు, భారతీయ జనతా పార్టీ నాయకులు బండి సంజయ్ కుమార్ గారి దిష్టిబొమ్మను దహనం చెయ్యగ దాని నిరసిస్తూ వారి మొండి వైఖరిని ఎండగడుతూ బుధవారం నిరసన వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లా డుతూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు 66 అబద్ధాల హామీలతో గద్దెనెక్కి ఏ ఒక్క హామీని నెరవేర్చకుండా ప్రజలను మభ్యపెడుతుందన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం తన మొండి వైఖరిని మార్చుకుని ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, లేని యెడల ప్రజల తరఫున నిలబడుతూ రాబోయే రోజుల్లో ప్రభుత్వాన్ని నిలదీస్తామని, నిరసన కార్యక్రమాలను ఉద్రిక్తం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గం కన్వీనర్ వడ్డేపల్లి నరసింహారాములు, పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రామచందర్ రెడ్డి, జిల్లా ఎస్సీ మోర్చా నాయకులు కూనమల్ల పృథ్వీరాజ్, సీనియర్ నాయకులు రవీందర్ సింగ్ (చిన్న), నర్సంపేట మండల అధ్యక్షులు తనుగుల అంబేద్కర్, సీనియర్ కార్యకర్తలు తదితరులుపాల్గొన్నారు.

## పెద్ది సుదర్శన్ రెడ్డిని విమర్శించే స్థాయి నీది కాదు

వేణుముద్దుల శ్రీధర్ రెడ్డి



**ప్రజాపక్షం/ నర్సంపేట :** నర్సంపేట నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత, మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డిని విమర్శించే స్థాయి నీది కాదని బిఆర్ఎస్ పట్టణ కార్యదర్శి వేణుముద్దుల శ్రీధర్ రెడ్డి అన్నారు. నర్సంపేట పట్టణంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కబ్జాలు , కాంట్రాక్టు, కమిషన్లు, వాటాలు, వసూళ్ళు, అరాచకాలు, అల్లర్లు, దందాలు, దౌర్జన్యాలతో నర్సంపేటలో చిల్లారా రాజకీయాలు చేస్తున్నది ఎవ్వా రో ప్రజలకు తెలుసన్నారు. ఫిర్యాదుల కోసం, అక్రమ కేసుల కోసం పోలీస్ స్టేషన్లలో కాపలాకాస్తున్నది ఎవరో ప్రజలకు తెలుసన్నారు. నర్సంపేటను అభివృద్ధి చేసింది ఎవరో.. ప్రస్తుతం విధ్వంసం చేస్తున్నది ఎవరో ప్రజలకు తెలుసన్నారు. నర్సంపేటలో ఎవరు ఊహించని విధంగా మెడికల్ కళాశాల, నర్సింగ్ కళాశాల, జిల్లా హాస్పిటల్ , డయాగ్నిస్టిక్ సెంటర్, డయాలసిస్ సెంటర్, బ్లడ్ బ్యాంక్, పాకాలరంగయ్య చెరువుకు గోదావరి జలాలు, చెక్ డ్యాములు, బ్రిడ్జిలు రోడ్ లు, హార్టికల్చర్ రీసెర్చ్ సెంటర్, సైనిక్ స్కూల్, ఆడిటోరియం, డివైడర్లు సెంట్రల్ లైటింగ్, వెజిటబుల్ మార్కెట్, సబ్ స్టేషన్లు, వ్యవసాయ సబ్సిడీ యంత్రాలు ,రైతులకు పంట నష్ట పరిహారం, అత్యధిక గురుకుల పాఠశాలను కళాశాలలు ఇలా విద్య వైద్యం, వ్యవసాయం, తాగు, సాగు నీటిలో నర్సంపేట నియోజకవర్గన్ని అభివృద్ధి చేసి చూపించారు. వివిధ డిపార్ట్మెంట్ల ద్వారా మా నాయకుడు పెద్ది సుదర్శన్ రెడ్డి తెచ్చిన వందల కోట్ల నిధులతోనే 14 నెలలుగా నర్సంపేటలో అభివృద్ధి పనులు జరుగుతున్నవి, ఒక్క రూపాయి నర్సంపేట నియోజకవర్గానికి ఈరోజు వరకు అదనంగా రాలేదన్నారు.

## ఫిబ్రవరి 27న ఎమ్మెల్సీ ఎన్నికలు

**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** ఎన్నికల కమిషన్ ఆఫ్ ఇండియా (ఈసీఐ) వరంగల్‌ఖమ్మంనల్గొండ ఉపాధ్యాయ నియోజకవర్గ శాసనమండలి ఎన్నికల తేదీలను ప్రకటించిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. బుధవారం వారు మాట్లాడుతూ ఈ మేరకు నామినేషన్ల సమర్పనకు చివరి తేదీ ఫిబ్రవరి 10వ తేదీ అని, నామినేషన్లను ఉపసంహరించుకునేందుకు చివరి తేదీ ఫిబ్రవరి 13, పోలింగ్ ఫిబ్రవరి 27 ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు జరుగనుందన్నారు. కావున జిల్లాలోని పోలీస్, అన్ని శాఖలకు చెందిన అధికారులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీలు ఈ ఆదేశాలను గమనించాలని కలెక్టర్ తెలిపారు.

## సంక్షేమ అమలులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

సిపిఐ (ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా కార్యదర్శి బందు సాయిలు




**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** దేశంలో రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలు చేయడంలో కేంద్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని, జయశంకర్ భూపాలపల్లి జిల్లా సమగ్ర అభివృద్ధికి ఐదు లక్షల కోట్లు నిధులు కేటాయించాల్సిందేనని, జిల్లాలో సింగరేణి బొగ్గు బావులు, విద్యుత్ కేంద్రాలు ఉన్నాయని కావున రైల్వే మార్గం ఏర్పాటు చేయాలని, గుడిసె వాసులకు పట్టాలు ఇవ్వాలని, సకలజనుల సమస్యల పరిష్కారమే సిపిఐ(ఎం) లక్ష్యమని సిపిఐ (ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా కార్యదర్శి బందు సాయిలు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని శ్రామిక భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఈనెల 25వ తేదీ నుండి 28వ తేదీ వరకు సంగారెడ్డిలో జరిగిన సిపిఐ(ఎం)రాష్ట్ర 4వ మహాసభల్లో సిపిఐ ఎం రాష్ట్ర కార్యదర్శిగా జాన్వెస్లీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. ఈ మహాసభలో రాష్ట్ర కమిటీ సభ్యునిగా సిపిఎం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి కామ్రేడ్ బందు సాయిలును ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లా సమగ్రంగా అభివృద్ధి చెందాలంటే భవిష్యత్ కార్యాచరణ పై సమగ్రంగా చర్చించడం జరిగిందన్నారు. జిల్లా సమస్యలపై పూర్తి అవగాహన ఉం దని, ప్రధానంగా జిల్లాలోని 12 మండలాలు సమగ్ర అభివృద్ధి జరగాలంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జిల్లాకు కచ్చితంగా 5 లక్షల కోట్లు నిధులు కేటాయించాలని తెలిపారు. బొగ్గు ఉన్న ప్రతి ఏరియాలో రైల్వే మార్గం ఉందని, కానీ జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ప్రాజెక్టులు, సింగరేణి బొగ్గు బావులు, జెన్ కో, పరిశ్రమలు ఉన్నప్పటికీ రైల్వే మార్గాన్ని ఏర్పాటు చేయడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయడంతో పాటు భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం వెలిశాల గుట్టలలో ఇనుప ఖనిజం ఉందని, సిమెంట్ ఫ్యాక్టరీ కర్మాగారం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎం జిల్లా కమిటీ సభ్యులు వెలిశెట్టి రాజయ్య, గుర్రం దేవేందర్, పోలెం రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

## భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న ఆర్‌అండ్‌బిస్పెషల్ చీఫ్ సెక్రటరీ



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్ :** వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీభద్రకాళి దేవస్థానాన్ని ఆర్‌అండ్‌బీ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్‌రాజ్ సందర్శించారు. ఆయన వెంట వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదాదేవి, ఆర్‌అండ్‌బీ సీఈ, ఎస్ఈ ఉన్నారు. ఆలయానికి విచ్చేసిన ప్రముఖులకు ఆలయ ఈవోశేషు భారతి, ప్రధాన అర్చకుడు భద్రకాళి శేషు ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా వల్లభ గణపతిని దర్శించుకున్న అనంతరం ఆలయంలో అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజ అనంతరం ప్రముఖులకు అర్చకులు మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేష వస్త్రాలు బహుకరించి ప్రసాదాలు అందచేశారు. అనంతరం దేవాదాయ ధర్మాదాయ శాఖ స్తపతి వల్లినాయగం, అసిస్టెంటు స్తపతి గణేష్ దేవస్థానానికి విచ్చేసి దేవస్థానంనాలుగువైపులా నిర్మించనున్న రాజగోపురాలప్లాన్లు,ఎస్టిమేట్లుపరిశీలించికొలతలు తీసుకున్నారు.

## సిఎం రేవంత్, ఎమ్మెల్యే కడియం చిత్రపటాలకు క్షీరాభిషేకం



**ప్రజాపక్షం/రఘునాథపల్లి :** సిఎం రేవంత్‌రెడ్డి ప్రవేశపెట్టిన నాలుగు సంక్షేమ పథకాలైన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులకు మండలంలోని కన్నాయపల్లి గ్రామానికి చెందిన లబ్దిదారులను పైలట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసి జనవరి 26న ప్రజాపాలన కార్యక్రమంలో లబ్దిదారులకు మంజూరు పత్రాలు అందించినందుకు బుధరవారం కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు పి అశోక్ ఆధ్వర్యంలో గ్రామస్థులంతా కలిసి సిఎం రేవంత్‌రెడ్డి, స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కోళ్ల రవిగౌడ్, మండల యువజన నాయకుడు లోనె శ్రవణ్, కాంగ్రెస్ గ్రామ ఉపాధ్యక్షుడు మంతపురి అనిల్, వడ్లకొండ శివప్రసాద్, బాషపాక కుమార్, పూజారి మదన్మోహన్, ఉపేందర్, భాస్కర్, మునీర్, రైతులు, లబ్దిదారులు పాల్గొన్నారు.

## మేడారం సమ్మక్క సారలమ్మలను దర్శించుకున్న టిజిఎన్‌పిడిసిఎల్ సిఎండి



**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి :** మేడారం సమ్మక్క సారలమ్మ లను టిజిఎన్‌పిడిసిఎల్ సిఎండి వరుణ్‌రెడ్డి బుధవారం దర్శించుకున్నారు. మినీ మేడారం జాతరకు సంబంధించిన పనులను త్వ రగా ముగించాలని మేడా రం జాతరకు ఎటువంటి అంతరాయం రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని విద్యుత్ అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ బీకాం సింగ్, ఎస్ఈ భూపాలపల్లి మల్లూర్ నాయక్, ములుగు డిఈ నాగేశ్వరరావు, డిఈ ఎంఆర్‌టిటి సదానంం, విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నిత్యావసర సరుకుల పంపిణీ



**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి:** గత వారం రోజుల క్రితం తాడ్వా యి మండలం గోనెపల్లి గ్రామానికి చెందిన రొక్కల ముత్తయ్య రామక్కల ఇల్లు అగ్ని ప్రమాదంలో దగ్ధమవగా విషయం తెలుసుకున్న ములుగు నియోజకవర్గ ఇన్‌చార్జి బడే నాగజ్యోతి స్థానిక బిఆర్ఎస్ నాయకులతో ఆ కుటుంబ సభ్యులకు తన వంతుగా వం ట సామాగ్రి, వంట పాత్రలు దుస్తులు, బియ్యం తదితర వస్తువులు పంపిణీ చేశారు. ఈ కుటుంబానికి ప్రభుత్వం నూతన గృహాన్ని మ oజూరు చేస్తూ తక్షణ సాయం క్రింద ఐటిడిఏ నుండి 25 వేల నగదును అందించాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రామ సహాయం శ్రీనివాస్‌రెడ్డి, గోపనబోయిన కొమురయ్య, జీడి బాబు, ఇర్ప విజయ, పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబాలకు ఇచ్చిన భూమిని వారికే కేటాయించాలి



పసులాది ముఖేష్

**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధిః** ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం చల్వాయి గ్రామంలోని కొన్ని సంవత్సరాల క్రితం నిరుపేద కుటుంబాలకు గత ప్రభుత్వం ఇచ్చిన భూమిని వారికే కేటాయించి, అక్రమార్కులకు కొమ్ముకాస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని బిజెపి ములుగు జిల్లా ఇన్‌చార్జి పసులాది ముఖేష్ డిమాండ్ చేశారు. బుధవారం ఆయన మాట్లాడుతూ చల్వాయి గ్రామ పంచాయతీ దగ్గరలో ఉన్న ప్రభుత్వ భూమిని అప్పటి ప్రభుత్వం నిరుపేద కుటుంబాలకు ఆ భూమిని ఇవ్వడం జరిగిందని, అప్పటి నుండి ఇప్పటి వరకు వాళ్ల ఆ భూమిలో ఎలాంటి ఇళ్లను కట్టుకోలేకపోయారు. దానిని గమనించిన కొంత మంది ఆ స్థలం లో ఫంక్షన్‌హాల్ కట్టుకున్నారు. దీనిపై బిఎస్‌పి జిల్లా ఇన్‌చార్జి పసులాది ముఖేష్ అధికారులకు నిలదీసి అడగారు. ఈ భూమిని నిరుపేద కుటుంబాలకు ఇవ్వడం జరిగిందని అది వారికే చెందాలని డిసెంబర్ 30వ తేదీన జిల్లా కలెక్టర్ ప్రజావాణిలో వినతిపత్రం సమర్పించడం జరిగిందని, వినతిపత్రం చూసిన కలెక్టర్, ఎంపిడిఒకు సమాచారం ఇచ్చి దానిపై విచారణ చేయమని చెప్పడం జరిగింది కానీ ఇప్పటి వరకు కలెక్టర్ చెప్పిన ఆదేశాలను బేఖాతరు చేసి ఎవరికి తెలియకుండా ఎంపిడిఓ, కార్యదర్శి అక్కడ కట్టిన ఫంక్షన్‌హాల్‌లో వేరే వ్యక్తులకు లీజుకు ఇవ్వడం జరిగిందన్నారు. దీనిపై మరల కలెక్టర్ స్పందించి అధికారులపై చర్యలు తీసుకొని నిరుపేదలకు తగిన న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఎస్‌పి జిల్లా ఇన్‌చార్జి పసులాది ముఖేష్, సామాజిక న్యాయపోరాట యువసేన కార్యవర్గ సభ్యులు గంగారపు అన్వేష్, బాధితులు మెరిలా, ఇలెందుల మరియ, నారాయణ, రమేష్, వినయ్ పాల్గొన్నారు.

## గద్దర్‌ను విమర్శించడం సరికాదు

కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆకినపల్లి శ్రీకాంత్



**ప్రజాపక్షం/కమలాపూర్ :** కేంద్ర హోంశాఖ సహాయక మంత్రి బండి సంజయ్ ప్రజా యుద్ధనౌక గద్దర్ ను అవమానించేలా అనుచిత వ్యాఖ్యలు చేశారు. ఆ వ్యాఖ్యాలను బండి సంజయ్ వెనక్కి తీసుకొని భేషరతుగా క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆకినపల్లి శ్రీకాంత్ డిమాండ్ చేశారు. సాహిత్య రూపకల్పం ద్వారా తెలంగాణ రాష్ట్ర సాధనలో క్రియాశీలకంగా ప్రజలను చైతన్యపరుస్తూ పోరాడిన యుద్ధ నౌక గద్దర్ పై అర్థరహితంగా బండి సంజయ్ మాట్లాడడం సిగ్గుచేటని అన్నారు.

## శ్రీవారి సేవలో నెక్కొండ సంగెం వాసులు



**ప్రజాపక్షం/నెక్కొండ:** తిరుమల తిరుపతి దేవస్థానంలో స్వామివారికి సేవ చేయడం కోసం వరంగల్ జిల్లా నెక్కొండ మండలం సంగెం మండలల భక్తులు వారం రోజులు తిరుమల తిరుపతి దేవస్థానం వెంకటేశ్వర స్వామి సేవకు వెళ్లారు. వీరు దేవస్థానం అధికారులు సూచనల మేరకు, రోజుకు ఒకచోట సేవా కార్యక్రమాలు చేయాలి. ఒకరోజు గర్భగుడిలో, మాడ వీధులలో, లగేజ్ కౌంటర్లలో అన్న ప్రసాదాలు కాజు కటింగ్ వసతిగృహాల వద్ద వైకుంఠ క్యూ కాంప్లెక్స్‌లో కళ్యాణ కట్ట వద్ద శాస్త్ర దీపారాధన వికలాంగులకు వృద్ధులకు విశేష సేవలు తదితర వాటిలో పాల్గొన్నారు. ఈ సేవ వెళ్లిన వారిలో ప్రముఖ న్యాయవాది కొమ్ము రమేష్ యాదవ్, వ్యాపారవేత్త రూప రెడ్డి సుధాకర్ రెడ్డి, సీనియర్ జర్నలిస్ట్ గిరగాని శ్రీనివాస్, గుల్లపల్లి ఉపేందర్, బంధు లక్ష్మణ్, కారింగుల సురేష్, కనకం పూర్ణచందర్, దాసరి శ్రీనివాస్, రత్నాకర్ రెడ్డి, మనోజ్, తదితరులు స్వామి వారి సేవలో పాల్గొన్నారు.

# హామీల అమలులో కాంగ్రెస్ విఫలం



**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధిః** కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు పరచడంలో పూర్తిగా విఫలమయ్యిందని బిజెపి ములుగు జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో బిజెపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన నాలుగు పథకాలు ఎక్కడ కూడా అమలు కావడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చెప్పిన విధంగా నాలుగు సంక్షేమ పథకాలు అమలు చేయాలని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్లు ఇస్తామని సర్వే పేరుతో కొన్ని రోజుల తర్వాత గ్రామసభలో లబ్ధిదారులను గుర్తిస్తామని చెప్పి గ్రామ గ్రామాన లబ్ధిదారుల పేర్లు చదివి వినిపించి, తర్వాత కాంగ్రెస్ కార్యకర్తలకే వచ్చే విధంగా ఇందిరమ్మ కమిటీల ఆమోదంతో ఇండ్లు పంపిణీ చేస్తామనడం ప్రజలను మోసం చేసే విధంగా కాంగ్రెస్ పార్టీ తీరు ఉందని, గ్రామసభల్లో లబ్ధిదారుల పేర్లు చదివిన వారందరికి ఇండ్లు వెంటనే ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఎస్‌టి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, బిజెపి జిల్లా నాయకులు భూక్య జవహర్, జిల్లా అధికార ప్రతినిధి సూర్యదేవర విశ్వనాథ్, కోశాధికారి గంగిశెట్టి రాజ్‌కుమార్, కార్యాలయ కార్యదర్శి రవిరెడ్డి, మండలాధ్యక్షులు రాయంచు నాగరాజు, మండల ఉపాధ్యక్షుడు పాపిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రణవ్ కృషితోనే దళిత బంధు



**ప్రజాపక్షం/కమలాపూర్ :** గత ప్రభుత్వంలో దళిత బంధు రెండో విడత నిధులు విడుదల కాకపోవడంతో హుజురాబాద్ నియోజకవర్గం దళితుల కోసం మంత్రులకు వినతి పత్రాన్ని అందించి ప్రభుత్వాన్ని ఒప్పించే విధంగా కాంగ్రెస్ పార్టీ హుజూరాబాద్ నియోజకవర్గం ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు చేసిన కృషి మరువలేనిదని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బాలసాని రమేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సీనియర్ నాయకులు పలువురు కాంగ్రెస్ నాయకులు అన్నారు. కమలాపూర్ బస్టాండ్ కూడలి వద్ద సిఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ ప్రణవ్ బాబు చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బొల్లం రాజిరెడ్డి, మాజీ ఎంపిటిసి మౌటం కుమారస్వామి, కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ సముద్రాల కృష్ణ, జనగాని శివకృష్ణ గౌడ్, బిక్షపతి, కిన్నెర కృష్ణమూర్తి, మాజీ సర్పంచ్ ఇంద్రసేన, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు పాటించాలి



**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధిః** వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని ఓఎస్‌డి గీతే మహేష్ బాబా సాహెబ్ అన్నారు. బుధవారం డిఎల్ఆర్ ఫంక్షన్ హాల్‌లో రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా ములుగు ఎస్‌పి శబరీష్, ఆదేశాల మేరకు ములుగు పోలీస్ శాఖ, రోడ్డు ట్రాన్స్‌పోర్ట్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో దాదాపు 300 మంది వాహనదారులకు రోడ్డు భద్రత గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ములుగు ఓఎస్‌డి గీతే మహేష్ బాబా సాహెబ్ హాజరై మాట్లాడుతూ వాహనదారులు తప్పకుండా రోడ్డు భద్రత నియమాలు పాటించాలని, వారిపై వారి యొక్క కుటుంబం ఆధారపడి ఉన్న విషయం గుర్తుంచుకోవాలన్నారు. అదేవిధంగా ములుగు జిల్లాలో చాలా వరకు జరిగిన రోడ్డు ప్రమాదాలలో హెల్మెట్ లేకుండా బైక్ డ్రైవ్ చేయడం, రాంగ్ రూట్‌లో రావడం అదేవిధంగా త్రాగి వాహనాలు నడపడం మూలంగా జరిగాయని, కాబట్టి వాహనదారులు తప్పకుండా రోడ్డు భద్రత నియమాలు పాటించాలని, ఫిబ్రవరి ఒకటవ తారీఖు నుండి స్పెషల్ డ్రైవ్ చేసి రోడ్డు భద్రత నియమాలను పాటించని వారి పట్ల చట్ట ప్రకారం కఠినంగా వ్యవహరిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ములుగు డిఎస్‌పి ఎన్ రవీందర్, ములుగు సిఐ వి శంకర్, ములుగు ఆర్‌టిఓ శ్రీనివాస్, ములుగు ఎస్ఐ సిహెచ్ వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## గద్దర్‌కు పద్మశ్రీ అవార్డు ఎలా ఇస్తారు?



**ప్రజాపక్షం/కమలాపూర్ :** మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలి వద్ద కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు ర్యాకం శ్రీనివాస్ మాట్లాడుతూ గద్దర్ కు పద్మశ్రీ అవార్డు ఎందుకు ఇవ్వలేదని రాష్ట్ర సిఎం అనడం విడ్డూరంగా ఉందని ఆయన ఆరోపించారు. ఆయనకు ఎందుకు ఇవ్వాలో తెలుపాలని బండి సంజయ్ కుమార్ మాట్లాడి నందుకు కాంగ్రెస్ నాయకులు కేంద్ర మంత్రి దిష్టి బొమ్మ దహనం చేయడం సరికాదన్నారు. కమ్యూనిస్టు భావజాలాలతో విప్లవ సాహిత్యం వెంట బెట్టుకోని తిరుగుతూ ఎంతో మంది చదువుకున్న యువతను అడవి బాట పట్టించిన ఘనత గద్దర్‌ది అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు భోగి బిక్షపతి, మాజీ సర్పంచ్ సారయ్య, జెట్టి సారంగపాణి, ఇనుగాల రత్నాకర్, చేలిక శ్రీనివాస్, భూపతి ప్రవీణ్, ఎండి. రాజ్ మహ్మద్, జక్కుల రమేష్, పెండ్యాల ప్రభాకర్, తదితరనేలే పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు నిత్యావసరాలు అందజేత



**ప్రజాపక్షం/రాయపర్తి:** మండలంలోని మైలారం గ్రామానికి చెందిన ఆశ వర్కర్ గట్ల రేణుక తల్లి సంగ అనసూర్య,బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎనగందుల మహేందర్ తండ్రి ఎనగందుల నారాయణ అనారోగ్యంతో మరణించగా బుధవారం బాధిత కుటుంబాలకు ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి సహాయంతో వేరు వేరుగా 50 కేజీల బియ్యం నిత్యావసర వస్తువులను మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి, పాక్స్ డైరెక్టర్ గబ్బేట యాకయ్య, పరుపాటి రవీందర్ రెడ్డి, బైరు యాకన్న, గుడెల్లి వెంకటయ్య, పార్టీ ముఖ్య నాయకులు కోలా సంపత్, ఎల్లస్వామి, చిర్ర దర్గయ్య, గట్ల ప్రభాకర్, గట్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## బహుజన్ సమాజ్ పార్టీలో 10కుటుంబాల చేరిక



తడికల శివకుమార్

**ప్రజాపక్షం/వెంకటాపురం(నూగూరు):** వెంకటాపురం మండలం ఆలుబాక గ్రామంలో బహుజన సమాజ్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం వెంకటాపురం మండల అదనపు ఇన్‌చార్జి కుమ్మరి రాంబాబు ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఆలుబాక గ్రామంలోని 10 కుటుంబాలను పార్టీ జిల్లా ఇన్‌చార్జి శివకుమార్ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించడం జరిగింది. వీరు బహుజన సమాజ్ పార్టీలో రావడం ఎంతో సంతోషదాయకమని శుభపరిణామమని అన్నారు. ఈ కుటుంబాలకు పార్టీ నిరంతరం అండగా ఉంటుందని అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఈ ప్రాంతంలో బహుజన ఉద్యమాన్ని విస్తృత పరిచేందుకు మీరు చేరిక ఎంతో దోహదపడుతుందని అన్నారు. బిసిలకు రాజకీయ అధికారంలో జనాభాకు తగిన వాటా బిఎస్పి ద్వారానే సాధ్యం ఆదివాసీలకు స్వయంపాలన ఐదవ షెడ్యూల్‌పై పూర్తి ఆధిపత్యం బిఎస్పి కల్పిస్తుందని పేర్కొన్నారు. ఈ సమావేశం సందర్భంగా జిల్లా ఇన్‌చార్జి శివకుమార్ సమక్షంలో వెంకటాపురం మండలాధ్యక్షుడిగా సొల్లేటి గణేష్ చారి పార్టీ భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షుడు కొండా చరణ్ నియమించడం జరిగింది. అదే విధంగా మండలాధ్యక్షులు గణేష్, మండల ఉపాధ్యక్షులుగా కంటి నేత్రానందని, మండల ప్రధాన కార్యదర్శిగా సువ్వా వెంకటేశ్వర్లని నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షులు గణేష్, మండల ఉపాధ్యక్షులుగా కంటి నేత్రానందని, మండల ప్రధాన కార్యదర్శిగా సువ్వా వెంకటేశ్వర్లు నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షులు కొండా చరణ్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు కుమ్మరి రాంబాబు, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి సామల ప్రవీణ్, నియోజకవర్గ కార్యదర్శి చల్లగుండ్ల సతీష్ చౌదరి, పాల్గొన్నారు.

## పశు వైద్య శిబిరాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**ప్రజాపక్షం/రాయపర్తి:** రైతులు పశు వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య అన్నారు. బుధవారం మండలం లోని మహబూబ్ నగర్ గ్రామంలో వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య మాట్లాడుతూ రైతులు ఉచిత పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఈదుల కంటి రవీందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణా రెడ్డి, డైరెక్టర్లు పుల్లూరు దామోదర్, ఎండీ ఖాజా మియా, ఎద్దు శ్రీను, నాను నాయక్, పశువైద్యాధికారి శృతి, డాక్టర్ యం.రాజేందర్, సుధారాణి, గోపాలమిత్ర సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# బిసి ఇంటలెక్చువల్స్ ఫోరం చీఫ్ కోఆర్డినేటర్‌గా డాక్టర్ కొంగ వీరస్వామి



ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ : బి.సి ఇంటలెక్చువల్స్ ఫోరం వరంగల్ ఉమ్మడి జిల్లా చీఫ్ కోఆర్డినేటర్ గా హనుమకొండకు చెందిన డాక్టర్ కొంగ వీరస్వామిని నియమిస్తూ రాష్ట్ర చైర్మన్ రిటైర్డ్ ఐఎఎస్ టి చిరంజీవులు నియామక పత్రాన్ని అందించారు. మంగళవారం హైదరాబాద్ లోని రాష్ట్ర కార్యాలయంలో జరిగిన రాష్ట్ర కమిటీ సమావేశంలో వీరాస్వామితో పాటు వివిధ రంగాలకు చెందిన వారిని కో ఆర్డినేటర్లుగా నియమించారు. ఈ సందర్భంగా రాష్ట్ర చైర్మన్ చిరంజీవులు మాట్లాడుతూ స్వాతంత్రం సిద్ధించి 77 ఏండ్లు అయినా 60 శాతం పైగా ఉన్న బి.సి లు అభివృద్ధికి నోచుకోలేని దుస్థితిలో జరుగుతున్న బి.సి ఉద్యమాలకు దిశ దశ చూపెట్టడానికి బి.సి సమాజం నుండి ఎదిగిన ఇంటలెక్చువల్స్ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. 100కు పైగా ఉన్న బి.సి కుల, ప్రజా సంఘాలను ఒకే కూటమిగా ఏర్పాటు చేయడానికి బి.సి ఇంటలెక్చువల్స్ ఫోరం కృషి చేస్తుందని ఆయన అన్నారు. చీఫ్ కోఆర్డినేటర్ గా నియమితులైన డాక్టర్ కొంగ వీరస్వామి మాట్లాడుతూ సామాజిక ఉద్యమాల్లో గత 30 ఏండ్లుగా కొనసాగుతున్న నాపై నమ్మకంతో ఉమ్మడి వరంగల్ జిల్లా చీఫ్ కోఆర్డినేటర్ గా నియమించిన చిరంజీవులు, నా నియామకానికి సహకరించిన రాష్ట్ర సహాయ కార్యదర్శి డాక్టర్ కూరపాటి రమేష్ లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. నాతో పాటు నియమింపబడిన కోఆర్డినేటర్లు డాక్టర్ సి హెచ్ రాములు, డాక్టర్ కొలిపాక వెంకటస్వామి, డాక్టర్ కొణతం కృష్ణ, డాక్టర్ సూత్రపు అనిల్, డాక్టర్ చంద మల్లయ్య, డాక్టర్ కె సూర్య కిరణ్, మండల పరుషరాములు, న్యాయవాది రాచకొండ ప్రవీణ్, ధర్మపురి రాజ గోవింద్, కొలిపాక ప్రకాష్, పెండెల సంపత్ లతో కలిసి బి.సి ఉద్యకారులతో పాటు సామాన్య ప్రజలను చైతన్యం చేయడంలో కీలకపాత్ర పోషిస్తామని అన్నారు. బి.సి సమాజ తాత్కాలిక సమస్యలపై పోరాటం చేస్తూనే అంతిమ లక్ష్యమైన రాజ్యాధికారం కోసం ముందుకు సాగుతామని అన్నారు. స్థానిక సంస్థల్లో బి.సి లు అత్యధిక స్థానాలను కైవసం చేసుకునేదుకు ఇంటలెక్చువల్స్ ఫోరం కృషి చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు చామకూర రాజు, అశోక్ గౌడ్, డాక్టర్ అవ్వారు వేణు కుమార్, న్యాయవాది కొమరయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు

## వేయి గొంతులు..లక్ష డప్పుల సన్నాహాలు



**ప్రజాపక్షం/భీమదేవరపల్లి:** వచ్చేనెల 7న హైదరాబాదులో నిర్వహించ తలపెట్టిన వేల గొంతులు.. లక్ష డప్పుల కార్యక్రమానికి జయప్రదం చేయాలని పల్లెల్లో ప్రచారాలతో మాదిగ నాయకులు హోరెత్తిస్తున్నారు. బుధవారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముత్తారం గ్రామంలో సన్నాహక సమావేశం నిర్వహించి, విరాళాలు సేకరిస్తున్నారు. డప్పులతో వాడవాడలు, ఇంటింటికి ప్రచారం చేసారు. మాదిగ డప్పు కళకారులతో కమిటీలు ఏర్పాటు చేస్తున్నారు. పెద్దసంఖ్యలో మాదిగలు డప్పులతో కార్యక్రమానికి తరలిరావాలని కోరారు. వేల గొంతులు.. లక్షల డప్పుల కార్యక్రమానికి అన్ని వర్గాల మద్దతుగా కూడగడుతున్నారు. ప్రచార కార్యక్రమంలో రేణుకుంట్ల ప్రసాద్, కడారి ఆదాం, దేవరాజు శంకర్, బుగ్గ సుధీర్, కడారి మొగిలి, తాడూరీ చిరంజీవి, మ్యాక రాజు, బుసుమల్ల రాజు, ప్రభాస్, కడారి శ్రీను, విజేత, స్టీవెన్, బాబు, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## నేవీ సైనికుడికి నివాళులు



**ప్రజాపక్షం/హసన్‌పర్తి:** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పోరేషన్ 66వ డివిజన్ పరిధి లోని హసన్‌పర్తికి చెందిన ఆకుల వంశీకృష్ణ ఇండియన్ కోస్ట్ గార్డు నేవీ సైనికునిగా పని చేస్తూ గుజరాత్ రాష్ట్రంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు బుధవారం వారి నివాసానికి వెళ్లి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో 66వ డివిజన్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, నేవీ అధికారులు, వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బిసి రాజకీయ యుద్ధభేరి సభకు గౌడసంఘం సంపూర్ణ మద్దతు



ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ : గౌడసంఘం రాష్ట్ర అధ్యక్షుడు పల్లెలక్ష్మణ్‌గౌడ్ ఆదేశానుసారం తీన్మార్ మల్లన్న ఎమ్మెల్సీ సుందర్ రాజు యాదవ్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 2 ఆదివారం మధ్యాహ్నం రెండు గంటల కు వేదిక ఆర్ట్స్ కాలేజ్ ప్రాంగణంలో బీసీ రాజకీయ యుద్ధభేరి సభకు గౌడ గీతా కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని తెలంగాణ గౌడ సంఘం నుండి వారికి పూర్తి మద్దతు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణగౌడ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గట్టురమేష్ గౌడ్, ఉపాధ్యక్షులు పట్టాపురం ఏకాంతంగౌడ్, జనరల్ సెక్రెటరీ లక్ష్మణ్ గౌడ్, జాయింట్ సెక్రెటరీ జనగాంవెంకటేశ్వర్లు గౌడ్, హన్మకొండ జిల్లా అధ్యక్షులు శ్రీపతి గోపి గౌడ్, జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు శ్రీపతి ప్రభాకర్ గౌడ్, ముంజాల బిక్షపతి గౌడ్,ములుగు జిల్లా అధ్యక్షులు తోటకూరి ప్రశాంత్ గౌడ్, మార్క రవీందర్ గౌడ్, బత్తిని వెంకటేష్ గౌడ్, చిర్ర వెంకట స్వామి గౌడ్, గడ్డమీద రమేష్ గౌడ్, పల్లె రాజు గౌడ్, బోల్లేపెల్లి రవీందర్ గౌడ్, గడ్డం శ్రీనివాస్ గౌడ్, తాళ్లపల్లి రమేష్ గౌడ్,బత్తిని సాంబశివ గౌడ్, గడ్డం రఘువంశి గౌడ్, తాళ్లపల్లి వెంకటేశ్వర్లు గౌడ్,మోడం రఘు గౌడ్, తాళ్లపల్లి దుర్గాప్రసాద్ గౌడ్, బోనగాని ఐలయ్య గౌడ్, మోడం దశరథం గౌడ్ తదితరులు పాల్గొని ప్రెస్ మీట్ లో బీసీ రాజకీయ యుద్ధభేరి మహాసభకు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు.

# పొదుపు చేయండి ధీమాగా ఉండండి



### పరస్పర సహకార సంఘ అధ్యక్షుడు నీల రవీందర్

**ప్రజాపక్షం/ఆత్మకూరు :** పొదుపు చేయండి ధీమాగా ఉండండి అని చేయూత పురుషుల పరస్పర సహకార సంఘ వ్యవస్థాపకులు నీల రవీందర్ పిలుపునిచ్చారు. చేయూత పురుషుల పొదుపు సంఘం ద్వితీ య వార్షిక మహాసభ హౌజుబుజు ర్గు గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణంలో బుధవారం సంఘ అధ్యక్షులు నీల రవీందర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ మహాసభకు హాజరైన సంఘ సభ్యులందరికీ లెక్కలతో కూడిన వ్రాతపూర్వకమైనటువంటి వివరాలు అం దరికీ అందించి చదివి వినిపించి ఆమోదం పొందడం జరిగినది. ఈ సందర్భంగా సంఘ వ్యవస్థాపకులు రవీం దర్ మాట్లాడుతూ 2022 నవంబర్లో ఏర్పడినటువంటి సంఘం ఇప్పటివరకు 300 మందితో పది లక్షల రూపాయలు నిధులు సమకూర్చుకోవడం జరిగిందన్నారు. గ్రామంలో ఉన్న ప్రతి పౌరునికి సంఘంలో సభ్యత్వం ఇవ్వడం జరుగుతుందని సభ్యత్వం పొందినటువంటి సభ్యులు వారి కుటుంబ ఆర్థిక అవసరాలు తీర్చుకోవడం కోసం సంఘం నుండి అప్పులు ఇవ్వడం జరుగుతుందన్నారు. అప్పు తీసుకున్నటువంటి సభ్యులు సక్రమంగా తన యొక్క అప్పును పొదుపును ప్రతినెల సక్రమంగా చెల్లించుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. 26 నెలలక్రితంఎర్పడిన సంఘము నిధులు 10 లక్షల రూపాయలు సమకూరినాయని, ఈ సంవత్సరం 117 మందికి పదిహేను లక్షల రూపాయల అప్పులు ఇచ్చి అవసరాలు తీర్చడం జరిగిందని, రెండు లక్షల రూపాయలు సంఘానికి ఆదాయం రావటం జరిగినదని తెలిపారు. ప్రతి సభ్యునికి బోనస్ రూపంలో తిరిగి వారి ఖాతాకి జమ చేయడం జరుగుతుందన్నారు. భవిష్యత్తులో సభ్యత్వాన్ని పెంచి అప్పు అర్హత కూడా పెంచి వారి కుటుంబ అవసరాలు తీర్చే విధంగా ఈ సంఘం తోడ్పాటిస్తుందని. మృతి చెందిన సభ్యుల కుటుంబాల మీద భారం పడకుండా ఇన్సూరెన్స్ పరంగా కూడా అవకాశాలు కల్పించడం జరిగిందన్నారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా స్థానిక సీఐ ఆర్ సంతోష్ హాజరై మాట్లాడుతూ 600 మందితో సంఘం ఏర్పాటు చేసి దాదాపు 45 లక్షల నిధులతో ఇలాంటి షూరిటి లేకుండా సభ్యులకు అప్పులు ఇవ్వడం హర్షించదగ్గ విషయమని సంఘ అధ్యక్షులకు పాలకవర్గానికి సభ్యులకు అభినందించారు. సంఘం ఇలాగే కొనసాగి గ్రామ ప్రజలంతా ఆర్థిక అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. అతిథులుగా నేరేడుపల్లి సంఘ అధ్యక్షులు ప్రభాకర్ ,ఘణకులు పూర్ణ చందర్ ,సంఘ ఉపాధ్యక్షులు బొడిగ రాంబాబు, సంఘ పాలకవర్గ సభ్యులు సయ్యద్ మౌల, సయ్యద్ కరీం సయ్యద్ మౌలా, గుండెబోయిన రాజు, నీలం కుమార్, షేక్ హుస్సేన్, దుప్పటి శంకర్. షేక్ అఫ్జల్, సంఘ సభ్యులు 250 మంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కెఆర్ నాగరాజును కలిసిన ఏనుమాముల మార్కెట్ చైర్మన్ ప్రియాంక



**ప్రజాపక్షం/హసన్‌పర్తి:** వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజును ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు బుధవరం వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన ఛైర్మన్‌గా నియమతులైన నూతన ఛైర్ పర్సన్ ఎర్ర ప్రియాంక పులి అనిల్ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజును మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందచేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే నాగరాజు ఛైర్మన్ ఎర్ర ప్రియాంక పులి అనిల్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

## పంచలింగాల శివాలయం పునర్నిర్మాణంలో భాగస్వాములు కావడం అదృష్టం



**ప్రజాపక్షం/ఆత్మకూరు:** పంచ లింగాల శివాలయం పునర్ నిర్మాణంలో భాగస్వాములు కావడం మా అదృష్టంగా భావిస్తున్నామని తహసీల్దారు జగన్మోహన్‌రెడ్డి అన్నారు. ం ఆత్మకూరు మండల కేంద్రలోని పంచలింగాల శివాలయంలో మాస శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించి రూ. 10,116 విరాళాన్ని అందచేశారు. అనంతరం తహసీల్దారు మాట్లాడుతూ.. దాతల సహకారంతో పునర్ నిర్మాణం పూర్తి చేసుకొని ఇటీవల ప్రారంభోత్సవం జరుపుకున్న దేవాలయంలో మిగిలిపోయిన పనులకు మా వంతు సహకారంగా అందించామన్నారు. శివ పార్వతుల అనుగ్రహం ఉంటే ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ఛైర్మన్ వంగాల బుచ్చిరెడ్డి, మాజీ సర్పంచులు సంపత్‌కుమార్, నాగెల్లి స్వామి,పాల్గొన్నారు.

## దత్తక్షేత్రంలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ పూజలు



**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** ములుగు రోడ్డులోని గణపతి సచ్చిదానంద దత్తక్షేత్రాన్ని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య బుధవారం హాజరై పూజలు చేశారు. ఎంతో విశిష్టత కలిగిన దత్తక్షేత్రంలో గణపతి, మహా విష్ణువు, దత్తాత్రేయుడు, అనాగమహాలక్ష్మి , కార్యసిద్ధి హను మాన్‌లను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సంద ర్భంగా ఆలయ అర్చకులు, కమిటీ సభ్యులు ఆలయ ప్రత్యేకతను వివరించారు. ప్రతీ అమావాస్య రోజున జరిగే పూజల గురించి తెలిపారు. వారి వెంట కాంగ్రెస్ అధ్యక్షుడు అంబేద్కర్ రాజు, సీనియర్ నాయకులు మార్క విజయ్, ఓరం సమ్మయ్య, పోలినేని లింగారావు, ఆలయ ట్రస్టీ ఛైర్మన్ వామనరావు, శివరామ కృష్ణప్రసాద్, అర్జున్ రావు బెండల, ఏకాంబ్రం, జూలూరి శ్రీనివాస్, యుగంధర్, విజేందర్, శ్రీనివాస్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# పదేళ్ల కెసిఆర్ పాలనలో అర్హులకు అందని డబల్ బెడ్ రూమ్ ఇండ్లు



### కాంగ్రెస్ నాయకురాలు ఊడెం సారిక శ్రీనివాస్ రెడ్డి

**ప్రజాపక్షం/గజ్వేల్:** పదేళ్ల కేసీఆర్ పాలనలో అర్హులకు ఇండ్లు ఇవ్వడంలో బిఆర్ఎస్ ప్రభుత్వం విఫలం అయిందని, అయితే రాష్ట్రంలో పారదర్శకంగా అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లను కేటాయిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై బిఆర్ఎస్ నాయకులు నాయకులు విమర్శించడం సిగ్గుచేటని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఊడెం సారిక శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆమె గజ్వేల్ లో మీడియాతో మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గ్రామ సభల నిర్వహణ దేవుడెరుగని ఎద్దేవా చేశారు. కేసీఆర్ పాలనలో రాష్ట్రంలో ప్రజకు స్వేచ్ఛ కరువైందని, ప్రశ్నించిన ప్రతి ఒక్కరిని జైలుకు పంపిన చరిత్ర బిఆర్ఎస్ కు దక్కిందని విమర్శించారు. భారత రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని కేసీఆర్ అపహాస్యం చేయగా, రైతులకు బేడీలు వేసిన ఘన చరిత్రను బిఆర్ఎస్ ప్రభుత్వం మూట కట్టుకుందని గుర్తు చేశారు. ప్రజపాలనలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రజల వద్దకే పాలనను చేరువ చేసే ఉద్దేశ్యంతో గ్రామసభలు నిర్వహిస్తుంటే ఓర్వలేక బిఆర్ఎస్ నాయకులు దానిని అడ్డుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలకు సంక్షేమ పథకాల లబ్ది చేకూరడం బిఆర్ఎస్ నాయకులకు ఇష్టం లేనట్టుందని, గతంలో ప్రభుత్వ పథకాలన్నీ బిఆర్ఎస్ కార్యకర్తలకే ఇచ్చుకున్న బిఆర్ఎస్ ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించడం గురువింజ సామెత గుర్తుకు తెస్తుందని తెలిపారు. ప్రజల సమక్షంలోనే లబ్దిదారుల ఎంపిక ద్వారా అసలైన లబ్ధిదారులకు న్యాయం జరుగుతుందని అన్నారు. పేదల సంక్షేమాన్ని జీర్ణించుకోలేకపోతున్న బిఆర్ఎస్ అభివృద్ధి నిరోధకులుగా చరిత్రలో నిలిచిపోతుందని, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ద్వారా భూమి లేని నిరుపేదలకు రూ.12 వేల ఆర్థిక సహాయం, ఇళ్ళు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల పథకంతో రూ.5 లక్షలతో ఇళ్ల నిర్మాణం, రైతులకు రైతు భరోసా, అర్హులైన వారందరికీ రేషన్ కార్డులను ఇలా ఎన్నో సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పేదల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతుందని హర్షం వ్యక్తం చేశారు. కేసీఆర్ ఇలాఖాలో డబుల్ బెడ్రూం ఇళ్లను కేటాయించడంలో అర్హులకు మొండి చేయి చూపారని, త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో వారికి గుణపాఠం తప్పదని వివరించారు.

## పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి



**ప్రజాపక్షం/గజ్వేల్:** పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫడరేషన్ సిద్ధిపేట జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చిట్యాల విజేందర్ రెడ్డి, సుంచు నరేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ట్రెజరి కార్యాలయంలో డిటివో ను కలిసి పెండింగులో ఉన్న మెడికల్, జిపిఎఫ్ లోన్స్, పార్ట్ ఫైనల్స్, ఫైనల్ పేమెంట్, సరెండర్ ఇతర బకాయిలు వెంటనే విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. లక్ష రూపాయలు పై బడిన బిల్లులు విడుదల చేయకపోవడంతో ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని, వెంటనే ఆయా బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం సంఘం డైరీని డిటివో కు అందజేశారు.



## ఉపాధి హామీ ఉద్యోగులు ఎంపిడిఒకు వినతి

**ప్రజాపక్షం/అల్లాదుర్గం:** ఉపాధి హామీలో విధులు నిర్వహించే ఉద్యోగులకు జీతాలు ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని కోరుతూ ఎంపీడీవో చంద్రశేఖర్ కు ఈజిఎస్ ఉద్యోగులు గురువారం వినతి పత్రం అందించారు. వారు మాట్లాడుతూ చాలీచాలని జీతాలతో ఉద్యోగాలు నిర్వహిస్తున్న తమలాంటి చిన్న ఉద్యోగులకు మూడు నెలలుగా జీతాలు విడుదల కాకపోవడంతో కుటుంబ పోషణ భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఏదో ఒక నెల జీతాలు రాలేదంటే సర్దుకుంటామని కానీ మూడు నెలలుగా ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వెంటనే ఉపాధి హామీ ఉద్యోగులకు జీతాలు విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ సుధాకర్, టిఏ లు స్వామి, జ్యోతి, తదితరులున్నారు.

## శ్రీ పంచమి వేడుకలకు మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ఆహ్వానం

### ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆహ్వాన పత్రిక అందజేత



**ప్రజాపక్షం/గజ్వేల్:** శ్రీ వసంత పంచమి (శ్రీ పంచమి) పర్వదినాన ప్రసిద్ధ వర్గల్ శ్రీ విద్యాధరి క్షేత్రాన్ని దర్శించుకోనున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ఫిబ్రవరి 3వ తేదీన జరగనున్న శ్రీ వసంత పంచమి వేడుకలను పురస్కరించుకొని మంత్రి పొన్నం ప్రభాకర్ కు ఆలయ కమిటీ నిర్వాహకులు దాచేపల్లి వెంకట కృష్ణారావు, గంగిశెట్టి సుధాకర్ గుప్త, కైలాస శ్రీనివాస్ ల బృందం బుధవారం రోజు ఆహ్వాన పత్రికను అందజేసి అమ్మవారి ప్రసాదం, శేష వస్త్రంతో సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, అమ్మవారి సంపూర్ణ కృపాకటాక్షాలు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆకాంక్షించారు. చదువుల తల్లి శ్రీ విద్యాధరి అమ్మవారిని ఇప్పటికే పలు సందర్భాల్లో సందర్శించి ఆశీస్సులు పొందినట్లు తెలిపారు. అంతేకాకుండా విశేష ప్రాచుర్యం కలిగిన ఆలయ అభివృద్ధికి తమ ప్రభుత్వ సంపూర్ణ సహకారం ఉంటుందని వివరించారు. అలాగే మెదక్ ఎంపీ రఘునందన్ రావు, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి తదితరులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సభ్యులు ఆహ్వాన పత్రికలు అందజేశారు.

## కాంగ్రెస్ నాయకులపై దాడిచేసే దమ్ముందా...?



**ప్రజాపక్షం/శివ్వంపేట :** కాంగ్రెస్ నాయకులపై బీఆర్ఎస్ నాయకులు దాడి చేసే దమ్ముందా అని కాంగ్రెస్ నాయకులు పులిమామిడి నవీన్‌గుప్తా, పీఏసీఎస్ ఛైర్మన్ వెంకటరాంరెడ్డిలు మండిపడ్డారు. శివ్వంపేటలో విలేకరులతో మాట్లాడుతూ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి ప్రభుత్వ కార్యక్రమాలకు ఆలస్యంగా వస్తూ కావాలని ప్రొటోకాల్ ఇష్యూని తెరపైకి తెస్తుందని అన్నారు. బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ నాయకులపై చేసే విమర్శలు ఇకనైనా మానుకోవాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేక బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారన్నారు. బీఆర్ఎస్‌పై వ్యతిరేకతతోనే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని, ఎమ్మెల్యే సొంత గ్రామమైన గోమారం గ్రామంలో ఎవరికి వ్యతిరేకంగా ఉన్నారో బీఆర్ఎస్ నాయకులు అర్థం చేసుకోవాలన్నారు. ఇకనైనా బీఆర్ఎస్ నాయకులు దిగజారుడు రాజకీయాలు మానుకొని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ ఛైర్మన్ వేణుగోపాల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ సోనిరవినాయక్, వారాల గణేశ్, సత్తయ్య, కమలయ్యగారి వెంకటేశ్, డి.కృష్ణ, బలవంత్‌రెడ్డి, నాగభూషణం, ప్రభులింగంగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, ఇసారపు రాజుగౌడ్ తదితరులు ఉన్నారు.

## బగలాముఖి శక్తిపీఠంలో భక్తుల రద్దీ



**ప్రజాపక్షం/శివ్వంపేట :** మండల కేంద్రమై న శివ్వంపేటలోని అత్యంత శక్తిపీఠాలలో ఒ కటైన శ్రీబగలాముఖి శక్తిపీఠంలో బుధవా రం మాఘ అమావాస్యను పురస్కరించుకొని భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారి ఉపాసకులు శాస్త్రుల వెంకటేశ్వరశర్మ ఆధ్వర్యంలో ఉద యం నుంచి భక్తులు తరలి వచ్చి పూజలు చేశారు. వేదమంత్రోచ్ఛరనల మద్య అమ్మవారికి పూర్ణాహుతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎఫ్‌డీసీ ఛైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి దంపతులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కార్యకర్తలను కడుపులో పెట్టుకొని కాపాడుకుంటాం

### రూ. 2 లక్షల ప్రమాద బీమా చెక్కులు అందజేత



**ప్రజాపక్షం/గజ్వేల్:** బిఆర్ఎస్ పార్టీ శ్రేణులకు అండగా కేసిఆర్ అండగా నిలుస్తున్నట్లూ ఎఫ్డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం రూ.2 లక్షల చొప్పున పార్టీ ప్రమాద భీమా చెక్కులను బాధిత కుటుంబ సభ్యులకు అందజేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. పార్టీ కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటామని అన్నారు. గజ్వేల్ నియోజకవర్గంలో సుమారు లక్ష సభ్యత్వాలు ఉండగా, దేశంలోనే అతిపెద్ద సభ్యత్వాలు కలిగిన పార్టీగా ఉన్నట్లు గుర్తు చేశారు. ఇప్పటి వరకు నియోజకవర్గంలో 381 మృతుల కుటుంబ సభ్యులకు రూ.7 కోట్ల 62 లక్షల ప్రమాద భీమా చెక్కులు అందించినట్లు తెలిపారు. పార్టీ కార్యకర్తలను కడుపులో పెట్టుకొని కాపాడుకుంటామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ నేతలు ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ కుట్రలను ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలని కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చిన సీఎం రేవంత్ రెడ్డికి అధికారంలో కొనసాగే హక్కు లేదని అన్నారు. ప్రభుత్వ పథకాలు కాంగ్రెస్ కార్యకర్తలకే వర్తింపజేస్తుండగా, వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు ఆ పార్టీకి బుద్ధి చెప్పాలని వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి అనంతుల ప్రశాంత్, మండల పార్టీ అధ్యక్షుడు నూనె కుమార్ యాదవ్, గిరాయిపల్లి మాజీ సర్పంచ్ సంజీవరెడ్డి, నాయకులు అహ్మద్, మల్లేశం, చంద్రమౌళి, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్‌ను కలిసిన పేట మున్సిపల్ చైర్మన్ ,కౌన్సిల్ సభ్యులు

**ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధి:** బీఆర్ ఎస్ పార్టీ అధినేత మాజీ



ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్‌రావును, మాజీ మంత్రులు హరీష్ రావు ,కేటీఆర్ ల ఆశీస్సులతో సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ నాయకత్వంలో సదాశివపేట పట్టణ అభివృద్ధికి పాటు పడి ఇటీవల పదవీ కాలం ముగించుకున్న సదాశివపేట చైర్ పర్సన్ ,వైస్ చైర్మన్ కౌన్సిల్ సభ్యులు హైదరాబాద్‌లో హరీష్‌రావు కేటీఆర్‌లను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం వారిని శాలువాతో సన్మానం చేసి దన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అపర్ణ శివరాజ్ పాటిల్ , మాజీ వైస్ చైర్మన్ చింత గోపాల్ ,సాతాని శ్రీశైలం, కంది ఇంద్రమోహన్ , విద్యాసాగర్ రెడ్డి ముబ్బిన్ మోహియయోద్దీన్ ,పిల్లి గుండ్ల వీరేశం, ఆత్మకూర్ నగేష్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి బీరప్పస్వామి జాతర ప్రారంభం



**ప్రజాపక్షం/టేక్మాల్ :** గొల్ల కుర్మల ఆరాధ్య దైవమైన శ్రీ బీరప్పస్వామి దేవాలయం జాతర మహోత్సవాలకు ముస్తాబయింది. ఒగ్గుబీర్లవారితో అనేక రకాల విన్యాసాలతో నిర్వహించే ఉత్సవం వారం రోజుల పాటూ కొనసాగనుంది. జాతరకు సంబందించి అన్ని రకాల వసతులతో పాటూ ఎర్పాట్లను నిర్వహకులు పూర్తి చేశారు. దేవాలయాన్ని రకరకాల రంగులతో, విద్యుత్ కాంతులతో ఎంతో ఆకర్షణీయంగా ముస్తాబు చేశారు. ఈ నెల 30 నుంచి వచ్చే నెల 07వ తేది వరకు ఉత్సవాలలు కొనసాగనున్నాయి. ఈనెల 30న మంద పోచమ్మకు, 31న మైలబోనం తీయుట, ఫిబ్రవరి 1న గంగకు వెళ్లుట, 2న బీరప్పస్వామికి బోనాల ఊరేగింపు, 3న బీరప్ప స్వామి కామరాతి కల్యాణం, 4న నాగవెల్లి వేళాలతో కథ చెప్పుట, 5న పాలు పొంగిచుట, సల్లలు చేయుట, 6న బొబుగొండకు బోనాల ఊరేగింపు, మద్యాహ్నం గ్రామంలో గ్యారడి విద్య, రాత్రి కథ చెప్పుట, 7న కడపలు కడుగుట బీర్లవారు వెళ్లిపోవుట వంటి కార్యక్రమాలు కొనసాగుతాయన్నారు. జాతర ఉత్సవాలకు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖమంత్రి దామోదర రాజనర్సింహ, జహిరాబాద్ ఎంపీ సురేషెషెట్కార్లు రానున్నట్లు నిర్వహకులు తెలిపారు. జిల్లా నలుమూలల నుంచి భక్తులు అధిక సంఖ్యలో హజరయి ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.

# కుంభమేళా గంగా నదిపై కర్గే వ్యాఖ్యలు ఆక్షేపణీయం

## బిజెపి మండల అధ్యక్షులు నవీన్ గుప్తా

**ప్రజాపక్షం/టేక్మాల్ :** కుంభమేళాగంగా నదిలో మునిగితే పేదరికం పోతుందా అని అడిగిన కాంగ్రెస్ పార్టీ జాతీయా అధ్యక్షుడు కార్గే చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని బిజెపి మండల అధ్యక్షులు నవీన్ గుప్తా తెలిపారు. కుంభమేళా కు పోతే మీరు గాని మీ ప్రభుత్వం గానీ ఎవరికైనా ఏదైనా సహాయం చేస్తుందా, సబ్సిడీస్తుందా అని ప్రశ్నించారు. మా డబ్బులు మేము పెట్టుకొని పోయి మా కోసం, మా నమ్మకం కోసం, మేము నమ్ముకున్న సనాతన ధర్మం కోసం మునుగుతున్నామన్నారు. ఎవరి నమ్మకం వారిది వారి మనోభావాలను దెబ్బతీసేలా మాట్లాడిన కార్గే భక్తులకు క్షమాపణ చెప్పాలన్నారు. కుంభమేళాకు భారీ సంఖ్యలో భక్తులు తరలి వెళ్తుంటే మీకు వచ్చిన నష్టం ఏందయ్యా..? మీరు ఒక హోదాలో ఉండి మీ కార్యకర్తలకు నేర్పిస్తున్నది. ఇదేనా అని ప్రశ్నించారు . ఎప్పుడూ హిందువుల పండుగలపైన, హిందువుల పైన పడి ఏడవటమేనా మీ కాంగ్రెస్ నాయకులు కొంచెం మారండి అని హితవు పలికారు.



భక్తుల మనోభావాలను దెబ్బతినేలా మాట్లాడిన కార్గే మాటలను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.బిజెపి మండల అధ్యక్షులు డాకప్పగారి నవీన్ గుప్తా, జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల మల్లికా అశోక్ అన్నారు.ల

# ఎమ్మెల్యే సునీత రెడ్డి పై కాంగ్రెస్ నాయకుల ఆరోపణలు దుర్మార్గం

**ప్రజాపక్షం/నర్సాపూర్:**టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని విమర్శించే టప్పుడు మీ గ్రామంలో ఎంత వరకు రైతు రుణ మాఫీ రైతు భరోసా చేశావు తెలుసుకో జిల్లా అధ్యక్షుడు ఆంజనేయ గౌడ్ సవాల్ దుర్మార్గమైన ఆరోపణలు చేయడం సరికాదు. సునీత రెడ్డి ని విమర్శిస్తే ఖబర్దార్ అప్పట్లో రెడ్డిపల్లి ఆంజనేయులు గౌడ్ స్థాయి ఏంటో అందరికీ తెలుసు అభివృద్ధికి సహకరిస్తాం. బిఆర్ఎస్ నాయకులు నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత రెడ్డి పై కాంగ్రెస్ నాయకులు దుర్మార్గమైన ఆరోపణలు చేయడం సరికాదని సునీత రెడ్డి ని విమర్శిస్తే ఖబర్దార్ అని బిఆర్ఎస్ నాయకులు మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నహీముద్దీన్, మాజీ వైస్ ఎంపీపీ వెంకట నర్సింగ్ రావు, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ శివకుమార్ లు అన్నారు. బుధవారం వారు నర్సాపూర్ లోని సునీత రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు సునీత రెడ్డి పట్ల లేనిపోని ఆరోపణలు చేయడం కాంగ్రెస్ నాయకులకు తగదన్నారు. అభివృద్ధి విషయంలో కాంగ్రెస్ పార్టీకి సహకరిస్తామని అన్నారు. వ్యక్తిగత విమర్శలు చేస్తే చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదు అని దాడికి ప్రతి దాడికి వెనుకాడే ప్రసక్తే లేదన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వ ఆయాయంలో నర్సాపూర్ ఎంతో అభివృద్ధి జరిగిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ 13 నెలల కాలంలో ఉచిత బస్సు తప్ప మరి ఏమి చేసింది లేదన్నారు. కాంగ్రెస్ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డికి విద్యావంతుడుగా పేరు ఉందని తెలుస్తుందన్నారు. కొందరు చిల్లర కాంగ్రెస్ నాయకుల మాటలు పట్టుకుని ఆవుల రాజిరెడ్డి చెడ్డ పేరు తెచ్చుకుంటున్నారని అన్నారు. టిఆర్ఎస్ పార్టీలో భూ అక్రమార్కులు ఉన్నారని కాంగ్రెస్ నాయకులు మాట్లాడడం లో ఎటువంటి అర్థం లేదని కాంగ్రెస్ పార్టీ లోని భూ అక్రమార్కులు ఉన్నారని రుజువు చేసేందుకు తమ సిద్ధమని కాంగ్రెస్ నాయకులు సిద్ధమ అని ప్రశ్నించారు. ప్రస్తుత కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులుగా వివరిస్తున్న ఆంజనేయులు గౌడ్, అప్పట్లో మామూలు వ్యక్తిగా పార్టీలో ఉండేవాడని ప్రస్తుతం ఫార్చునర్ లో తిరుగుతున్నాడని, అంత డబ్బు ఎక్కడ నుంచి వచ్చిందని ప్రశ్నించారు. ఇక ముందు సునీత రెడ్డి ని వ్యక్తిగతంగా విమర్శిస్తే ఖబర్దార్ అని వారు సవాల్ చేశారు. ఈ కార్యక్రమంలో కంబాల బిక్షపతి, పంబాల రామచందర్, సేనాధిపతి, జితేందర్ రెడ్డి, రామా గౌడ్, వెంకటేష్ గౌడ్ తదితరులున్నారు.





## సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ..

**ప్రజాపక్షం/శివ్వంపేట :** మండల పరిధిలోని దొంతి గ్రామానికి చెందిన షఫియోద్దీన్‌కు మంజూరు అయిన రూ. 12,500 సీఎంఆర్ఎఫ్ చెక్కును టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రాజిరెడ్డి, పీఏసీఎస్ ఛైర్మన్ వెంకటరాంరెడ్డి చేతులమీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్‌గౌడ్, పీఏసీఎస్ వైస్ ఛైర్మన్ వేణుగోపాల్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

# సంక్షేమ బోర్డులో ప్రజా ప్రతినిధుల జోక్యం తగదు...



**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్:** తెలంగాణ రాష్ట్ర భవన నిర్మాణ సంక్షేమ బోర్డులో ప్రజా ప్రతినిధుల జోక్యం తగదని బిఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కలాల్ శ్రీనివాస్ అన్నారు. బుధవారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని విపంచి కళా నిలయంలో బిఎంఎస్ అనుబంధ భవన నిర్మాణ కార్మిక సంఘాల ద్వితీయ మహాసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా బిఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామిరెడ్డితో కలిసి కలాల్ శ్రీనివాస్ మాట్లాడుతూ కార్మికుల సంక్షేమానికి ఖర్చు చేయాల్సిన డబ్బులను ప్రభుత్వం ఇతర ప్రయోజనాలకు ఖర్చు చేయడం సమంజసం కాదన్నారు. అంగవైకల్యం చెందిన కార్మికులకు ఐదు లక్షల నుండి పది లక్షల వరకు బీమా అందించాలని డిమాండ్ చేశారు. అరువై ఏళ్లు పైబడిన కార్మికులకు సంక్షేమ బోర్డు నుండి పెన్షన్ అందించాలని డిమాండ్ చేశారు. వెల్ఫేర్ బోర్డులో గుర్తింపు పోందిన కేంద్ర కార్మిక సంఘాల నాయకులను సభ్యులుగా నియమిస్తే కార్మికుల సమస్యలు త్వరగా పరిష్కరించవచ్చన్నారు. ఈ సమావేశంలో కార్మికుల సంక్షేమం కోసం పలు తీర్మానాలు ప్రవేశపెట్టారు. ఈ సమావేశంలో తూర్పు రాంరెడ్డి,పాటిల్,రామ్మోహన్,సుబ్బారావు,శంకర్,తిరుపతిగౌడ్,సత్యనారాయణ,రాజిరెడ్డి తదితరులు పాల్గోన్నారు.

# బిజెపికి పనిచేస్తేనే అవార్డులు ఇస్తారా.. ?

## జిల్లా కాంగ్రెస్ నేత కోనాపూర్ బక్కప్ప



**ప్రజాపక్షం/ సదాశివపేట :** తెలంగాణ ప్రజా యుద్ధ నౌక గద్దర్ పట్ల అవమానకరంగా మాట్లాడిన కేంద్ర మంత్రి పదవి నుంచి భర్తరఫ్ చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కోనాపూర్ బక్కప్ప మీడియాతో మాట్లాడారు. బండి సంజయ్ మాటలు గల్లీ లీడర్ కంటే హీనంగా ఉన్నాయని అన్నారు. తన పాటలతో ఉద్యమన్ని ఉరూతలూగించారన్నారు. ఆయన జీవితం మొత్తం పేద ,బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కోసం తెలంగాణ కోసం త్యాగం చేశారన్నారు. ఒక గొప్ప తెలంగాణ అమరుడిని పట్టుకొని కించపరిచేలా మాట్లాడడం బండి సంజయ్ కు సంస్కారానికి నిదర్శనమన్నారు. తెలంగాణ ఉద్యమంలో గద్దర్ పాత్ర మరువలేనిదని, తెలంగాణ సంస్కృతి కళలు, గద్దర్ పాటలు కవితల్లో ప్రతిభింబిస్తాయని గద్దర్ తల కవితలతో పాటలతో ప్రజలను చైతన్య పరుస్తూ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు,కళలు,కవితలను పునర్జీవింప చేయడంలో గద్దర్ సేవలను గుర్తు చేస్తే తెలంగాణలో పుట్టి తెలంగాణ ప్రజల ఓట్లతో గెలిచిన బండి సంజయ్ గద్దర్ గురించి దురుసుగా అవమానించి దుర్మార్గంగా మాట్లాడటం సరికాదన్నారు. తెలంగాణను అవమానించిన బండి సంజయ్ తెలంగాణ రాష్ట్రంలో ఉండే అర్హత లేదన్నారు. తెలంగాణలో ఉండాలంటే గద్దర్ అలాగే, తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

# జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో బేటీ బచావో.. బేటీ పడావో''

**ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధి :** జిల్లా మహిళ శిశు సంక్షేమ శాఖ మహిళా సాదికారత కేంద్రం ఆధ్వర్యంలో బేటీ బచావో .. బేటి పడావో దశాబ్ది ఉత్సవాలలో భాగంగా అవగాహన కార్యక్రమం అర్బన్ ప్యామిలీ వెల్ఫేర్ సెంటర్ , జడ్పీఎస్ హెచ్ ఎస్ పాఠశాలల సదాశివపేటలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిసిపిఎన్‌డిటీ యాక్ట్ (లింగ నిర్ధారణ ) ఆడపిల్ల ప్రాముఖ్యత ఆరోగ్యం ,రక్తహీనత నివారణ చర్యలు వంటి అంశాలను వివరించారు. జడ్పీహెచ్ ఎస్ పాఠశాలలో ఋతు క్రమ పరిశుభ్రత ,కిషోర్ బాలికలు తీసుకోవాలసిన జాగ్రత్తలు విద్య ప్రాముఖ్యత వంటి అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో అధికారులతో విద్యార్థులచే ఆశల చేత ప్రతిజ్ఞ చేయించారు. అదే విధంగా బాలికల పేరుతో



మొక్కలు నాటడం జరిగింది. ఐసిడీఎస్ సిడీపీఓ చంద్రకళ మెడికల్ ఆఫీసర్ ప్రీతి జిల్లా మహిళా సాదికారత కేంద్రం జిల్లా సమన్వయకర్త పల్లవి ఐసిడిఎస్ సూపర్వైజర్ మాణేమ్మ, జిఎస్ విశాల హస్పీటల్ సిబ్బంది ,అంగన్వాడీ టీచర్లు ,ఆశలు, స్కూల్ సిబ్బంది ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి రాజ్యసభ సభ్యుడు కె. లక్ష్మణ్‌కు ఘన స్వాగతం



**ప్రజాపక్షం/ సదాశివపేట :** బిజేపి ఎంపీలు లక్ష్మ ణ్ కొండా విశ్వేశ్వర రెడ్డిలు జహీరాబాద్‌లో అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళుతుండగా సదాశివపేట బిజెపి నేత నెమలి కొండ వేణు మాదవ్ ఆద్వర్యంలో ముంబై నేషనల్ హైవేపై బిజెపి నాయకులు స్వాగతం పలికారు. బిజేపి రాజ్యసభ సభ్యుడు కె. లక్ష్మ ణ్ ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి బిజేపి నేత మర్రి శశిధర్ రెడ్డిలకు స్వాగతం పలికి శాలువాలతో బిజెపి మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వేణుమాదవ్ తోపాటు బిజెపి నేతలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజేపి మండల అద్యక్షుడు ఆదిత్య జిల్లా జనరల్ సెక్రటరీ మాణిక్ రావు మెదక్ పార్లమెంట్ కన్వీనర సంగమేశ్వర్ రాష్ట్ర నాయకులు కొండాపురం జగన్ శేఖర్ ,శ్రీకాంత్ క్రిష్ణ శ్రీశైలం, ఉప సర్పంచ్ శ్రీశైలం, శేఖర్, ప్రశాంత్ శివలింగం ప్రసాద్ సుభాష్ నాగన్న కాశినాథ్ తదితరులు పాల్గొన్నారు.

# సైన్స్ ల్యాబ్ భవన నిర్మాణానికి స్థల పరిశీలన..



**ప్రజాపక్షం/బెజ్జంకి:** మండల పరిధిలోని గాగిల్లాపూర్ గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సైన్స్ ల్యాబ్ నూతన భవన నిర్మాణానికి స్థానిక కాంగ్రెస్ నాయకులు బుధవారం స్థల పరిశీలన చేశారు.అనంతరం వడ్లూర్ గ్రామానికి చెందిన అమ్ముల మంజులకు సీఎం సహాయ నిధి నుండి మంజూరైన సిఎంఆర్ఎఫ్ చెక్కును భాధితురాలికి అందజేశారు.అనంతరం గూడెం గ్రామానికి చెందిన గూడెల్లి కనుకయ్య ఇటీవల మరణించగా మృతుడి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మేన్ పులి కృష్ణ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్,పార్టీ మండలాధ్యక్షులు ముక్కీస రత్నాకర్ రెడ్డి,ఏఎంసి వైస్ చైర్మేన్ చిలువేరు శ్రీనివాస్ రెడ్డి,నాయకులు బైర సంతోష్,గూడెల్లి శ్రీకాంత్,పులి సంతోష్,మధుసుధన్ రెడ్డి,ఆయా గ్రామాల పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలకు ఎక్కువగా ఫైబర్ ఫుడ్ అందించాలి...

## * చిల్డ్రన్ స్పెషలిస్టు డాక్టర్ సాయిరాం



**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్:** సిద్దిపేట పట్టణ కేంద్రంలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్‌లో విద్యార్థులకు సిరి చిల్డ్రన్స్ హాస్పిటల్ వారి ఆద్వర్యంలో బుధవారం హెల్త్ క్యాంపు నిర్వహించారు. హెల్త్ క్యాంపులో భాగంగా 220 మంది విద్యార్థులను పరిశీలించి వారికి అవసరమైనటువంటి విద్యార్థులకు ఉచితంగా వైద్యం,మెడిసిన్ అందించారు. ఈ సందర్బంగా డాక్టర్ సాయిరాం మాట్లాడుతూ చిన్న పిల్లల్లో ఆహారపు అలవాట్లు చాలా ముఖ్యమని,వారికి అందించే ఆహారములో ఎక్కువగా ఫైబర్ కంటెంట్ ఉండేలాగా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనంతరం డాక్టర్ సాయిరాంను పాఠశాల బృందం శాలుతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రమేష్ నాయక్,ప్రధానాచార్యులు మోతుకు నరేష్‌కుమార్,సాయిచరణ్,వైద్య సిబ్బంది,ఆచార్యులు తదితరులు పాల్గోన్నారు.

## రవాణా శాఖ కార్యాలయంలో కంటి పరీక్ష శిబిరం నిర్వహణ

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** జిల్లాలోని రవాణా శాఖ కార్యాలయంలో కంటి పరీక్ష వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించడం జరిగిందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి తెలిపారు.బుధవారం జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలలో భాగంగా జిల్లా వైద్యారోగశాఖ అధికారి ఆదేశాల మేరకు వైద్య అధికారులు జిల్లా రవాణా శాఖ అధికారి కార్యాలయంలో కంటి పరీక్ష శిబిరం నిర్వహించారు. రవాణా శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కమిటీ పరీక్ష శిబిరంలో వైద్య సిబ్బంది పాల్గొని వైద్య సేవలు అందించారు. ఈ శిబిరంలో 60 మందికి సాధారణ వైద్య పరీక్షలు, 51 మందికి కంటి పరీక్షలు నిర్వహించే 39 మంది దృష్టి దోషాలను గుర్తించి కంటి అద్దాలకు సిఫార్సు చేశారు, టెరిజీయం కు మరో ఇద్దరిని సిఫార్సు చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రామకృష్ణ, ఆప్తాల్మిక్ అధికారులు అజయ్ కుమార్, సమ్మయ్య, నర్సింగ్ అధికారి , పాల్గొన్నారు.

## అనారోగ్య సమస్య లతో సింగరేణి కార్మికుడు ఆత్మహత్య

**ప్రజాపక్షం/రామగిరి :**రామగిరి మండలం సెంటనరి కాలనీ కి చెందిన దయాకి శ్రీనివాస్ ( 56) సంవత్సరాలు అనే సింగరేణి కార్మికుడు అనారోగ్య సమస్యలతో బాధపడుతూ బుధవారం ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. వివరాల లోకి వెళితే మృతుడు శ్రీనివాస్ సెంటనరి కాలనీ ST2551 క్వార్టర్ లో నివసిస్తున్నాడు. గత ఆరు నెలల నుండి కడుపునొప్పి మరి అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నాడు. హాస్పటల్లో చికిత్స చేయించుకున్న తగ్గకపోవడంతో మనస్తవం చెంది ఇంటి ఆవరణలో వరండాలో రేకుల షెడ్డు ఊరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుని భార్య అరుణ తెల్లవారి నిద్ర లేచి చూసేసరికి వరండాలో రేకుల షెడ్డు కు ఉరివేసుకొని మృతి చెంది ఉన్నాడు. మృతుని పెద్ద కూతురు మౌనిక ఇచ్చిన ఫి ర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ చంద్రకుమార్ తెలిపారు.

## బాధితుడికి ఎమ్మెల్యే పరామర్శ

**ప్రజాపక్షం/ రామగిరి :** రామగిరి మండలం వెంకట్రావు పల్లె గ్రామానికి చెందిన భోగ వెంకటేష్ ఇటీవల ప్రమాదంలో గాయపడగా మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ బుధవారం పరమర్శించారు. అనంతరం ఆయన ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట బుర్ర ముత్యాలు ఉన్నారు.

## మందకృష్ణకు పద్మశ్రీ ప్రకటించడం హర్షణీయం

**ప్రజాపక్షం/బీర్‌పూర్:** ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగకి భారత ప్రభుత్వం పద్మశ్రీ అవార్డు ప్రకటించడం హర్షనీయమని ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర కార్యదర్శి చిలుముల లక్ష్మణ్ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మూడు దశాబ్దాల పాటుగా అణగారిన జాతుల కోసం బడుగు బలహీన పేద ప్రజల కోసం తెలుగు రాష్ట్రాలలో కాకుండాదేశంలోని రాష్ట్రాలలో మాదిగల హక్కుల కోసం ఏబిసిడి వర్గీకరణ కోసం ఆలుపెరిగిన పోరాటం చేసిన గొప్ప వ్యక్తి మందకృష్ణ మాదిగా అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ నాయకులు పారేపల్లి రాజ మల్లయ్య,ఎంఆర్‌పిఎస్ నాయకులు పాల్గొన్నారు

## ప్రభుత్వ భూమిలో అక్రమ కట్టడాలు నిర్మిస్తే కఠినచర్యలు

**ప్రజాపక్షం/గొల్లపల్లి :** జగిత్యాల జిల్లాలోని గొల్లపల్లి మండల తహశీల్దార్ కార్యాలయంలో బుధవారం తహశీల్దార్ వరందన్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేసిన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.మండల కేంద్రంలో గల ప్రభుత్వ భూమి 735,సర్వే నంబర్ లో పలువురు రాజకీయ నాయకుల అండదండలతో కబ్జా చేసి ఇండ్ల నిర్మాణం చెప్పటుతున్నారు.స్థానికులు కాకుండా వివిధ గ్రామాల నుంచి వచ్చి ఇండ్ల నిర్మిచుకన్నారు. మరి కొందరు స్థలలును అక్రమంగా కబ్జా చేసి నిర్మాణం కోసం.సామాగ్రి తెచ్చి వేసుకున్నారు . తెచ్చుకున్న సామగ్రిని.ఎవరిదివారు తీసుకొని వెళ్లగలరు . ప్రభుత్వ భూమిలో అక్రం మా కట్టడాలు .ప్రభుత్వ భూమిలో అక్రమ కట్టడాలు కట్టకూడదని సూచించారు . తాసిల్దార్ కార్యాలయం నుండి ఎలాంటి అనుమతులు లేకుండా ఇండ్లు నిర్మాణం చేపడితే అలాంటి అక్రమ చేపడితే అలాంటి ఇండ్లను కూల్చివేయడం జరుగుతుందని ఆయన తెలిపారు ప్రభుత్వ భూమిలో పట్టా పత్రాలు పొంది గ్రామపంచాయతీ నుంచి అనుమతి తీసుకున్నాకే ఇంటి నిర్మాణం చేపట్టాలి అందుకు విరుద్ధంగా ఇల్లు నిర్మిస్తే విచారణ జరిపి తొలగిస్తామని తెలిపారు.కొందరి మాటలు నమ్మి అక్రమ కట్టడాలు కట్టడం వలన నష్టపోవాల్సి వస్తుందని తెలిపారు . ప్రభుత్వ భూమిలో .కట్టుకోవడానికి డబ్బులు ఇచ్చి మోసపోకండి . కట్టడాలు నిర్మించుకున్న లబ్ధిదారులను అడగగా వారు పొంతన లేనిసమాధానాలు చెబుతున్నారు .ఎవరైనా వచ్చి మీ వెనుక మేము ఉన్నాం మీరు కట్టుకోండి అని చెబితే నమ్మి అక్రమ కట్టడాలు కట్టిన వారి మీద కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

## నీటి విడుదల పట్లరైతుల హర్షం

**ప్రజాపక్షం / ధర్మపురి :** వేసిన పంటలకు నీరు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని తెలిపిన వెంటనే అధికారులతో మాట్లాడి నీటిని విడుదల చేసిన ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్‌కు రైతులు కృతజ్ఞతలు తెలిపారు. మండలంలోని దోనూర్, నక్కలపేట, తీగెల ధర్మారం రైతులు వరి, మొక్కజొన్న పంటలు సాగు చేస్తుండగా బావులలో భూగర్బ జలాలు అడుగంటి పంటలకు నీరందడం లేదు. ధర్మపురి ఏఎంసి చైర్మన్ సంగ నర్సింహులు సంబంధిత రైతులతో కలిసి విప్ అడ్లూరికి పరిస్థితి వివరించారు. రోళ్లవాగు ప్రధాన కాలువ ద్వారా నీరందించినట్లయితే సుమారు 500 ఎకరాల పంటను కాపాడుకోవచ్చని వివరించారు. విప్ లక్ష్మ ణ్ కుమార్ ఇరిగేషన్ డిఈఈ చక్రు నాయక్‌తో మాట్లాడడంతో బుధవారం ఉదయం ప్రధాన కాలువ ద్వారా నీటిని విడుదల చేశారు. అంతేకాకుండా వేసవి సమీపిస్తుండడంతో పశువుల దాహార్తిని తీర్చేందుకు చెరువులను నీటితో నింపాలని, విప్ అధికారులను ఆదేశించారు. నీటి విడుదల చేయడం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేస్తూ విప్ అడ్లూరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ నర్సింహులు, జంగిలి ప్రభాకర్, ముత్యం సంతోష్, పోడేటి ఉపేందర్, తోట సత్తెన్న, మారినేని ఎర్రయ్య, ఉప్పు గౌతం, అనకొండ రాజన్న, తోట ఈశ్వరయ్య, పాల్గొన్నారు.

## మార్చిలో ప్లబిక్ ఎగ్జామినేషన్



**ప్రజాపక్షం/జగిత్యాలటౌన్:** ఇంటర్మీడియట్ పబ్లిక్ ఎగ్జామినేషన్ మార్చి2025లో , ప్రాక్టికల్ పరీక్షలు జిల్లాలో ఫిబ్రవరి 3 నుండి 22 వరకు జరుగనున్నాయి. ప్రాక్టికల్ పరీక్షకు సంబంధించిన వివిధ డిపార్ట్‌మెంట్ డిస్ట్రిక్ ఆఫీసర్స్‌తో సమన్వయ సమావేశంను అడిషనల్ కలెక్టర్ గౌతం రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. పరీక్షల నిర్వహణకు అవసరమైన సహాయ సహకారాలు వివిధ శాఖల అధికారులు అందించాలని అడిషనల్ కలెక్టర్‌ని పరీక్షల కన్వీనర్ బి. నారాయణ కోరారు. ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణకు వివిధ జిల్లా శాఖల అధికారులు తమ సహకారాన్ని అందించాలని అధికారులను ఆదేశించారు. విద్యుత్ శాఖ అధికారులు పరీక్ష కేంద్రాలలో నిరంతరాయంగా విద్యుత్ సరఫరా అందించే విధంగా ఏర్పాటు చేయాలని పరీక్షలు సీసీ కెమెరాలు నిఘా నేతృత్వంలో జరుగుతాయని తెలిపారు. విద్యుత్ ఆటంకం లేకుండా చూడాలని ఆదేశిచారు. పరీక్ష కేంద్రాలలో విద్యార్థులు ఏదేని ఆరోగ్య సమస్య వచ్చిన్నట్లయితే తక్షణమే చికిత్స ఏర్పాటు చేయాలని డిఎంహెచ్‌వోను ఆదేశించారు. ఫైర్ డిపార్ట్‌మెంట్ వారికి ప్రమాదాలు జరుగకుండా కళాశాల యజమాన్యాలను సూచనలు చేయాలన్నారు. ఆర్టీసిఅధికారులు వివిధ గ్రామాల నుండి వచ్చే విద్యార్థులకు సకాలంలో చేరవేసే విధంగా వివిధ డిపో మేనేజర్లకు సూచన ఇవ్వాలని జగిత్యాల డిపో మేనేజర్‌ను కోరారు. పరీక్షలను ప్రశాంత వాతావరణంలో ఎలాంటి పొరపాట్లు జరుగకుండా నిర్వహించాలని జిల్లా పరీక్షల కమిటీకి సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ అధికారి, జిల్లా విద్యాశాఖ అధికారి,అగ్నిమాపక అధికారి, విద్యుత్ శక్తి ట్రాన్స్కో అధికారి, పోస్టల్ డిపార్ట్‌మెంట్ , డిఎంహెచ్‌వో మరియు జిల్లా పరీక్షల కమిటీ సభ్యులు పాల్గోన్నారు

## స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి

**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** ఎన్‌టిపిసిస్టేజ్ 2 ప్లాంట్ విస్తరణలో ప్రభావిత ప్రాంతాల ప్రజల సమస్యలు పరిష్కరించాలని, స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బిఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్ కోరారు. బుధవారం పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షకు మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ వినతి పత్రం అందించారు. అనంతరం కోరుకంటి చందర్ మీడియాతూ ఎన్‌టిపిసి ప్రాజెక్టు ఎర్పాటు కోసం గతంలో 10 వేల ఎకరాలు సేకరించిందని, మళ్ళీ 600 ఎకరాలు భూసేకరణ చేస్తున్నదన్నారని, గత పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణకు ఇప్పుడు తేడా ఉందని చెప్పారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో పోలీస్ పహారా నడుమ ప్రజ అభిప్రాయ సేకరణ నడుస్తుందన్నారు. ప్రజాభిప్రాయ సేకరణ అంటే ప్రజల నుండి అభిప్రాయాలు తీసుకోవాలన్నారు. ప్రభావిత ప్రాంత ప్రజల సమస్యలను పరిష్కరించాలని బిఆర్‌ఎస్ డిమాండ్ చేస్తుందని, బద్రిపల్లి, మల్యాలపల్లి, యాష్ ప్లాంట్‌తో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అక్కడి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. పోలీస్ కమిషనరేట్ పక్కన ఖాళీ స్థలం లో ప్రభావిత గ్రామాల ప్రజలను తరలించాలన్నారు. ఈ కార్యక్రమంలోబిఆర్‌ఎస్ నాయకులు కుమ్మరి శ్రీనివాస్,నారాయణదాసు మారుతి, నూతి తిరుపతి, వడ్లకొండ మహేందర్ పాల్గొన్నారు.

## రికార్డులను స్వాధీనం చేసుకున్న మున్సిపాలిటీ అధికారులు



**ప్రజాపక్షం/కొత్తపల్లి:**కరీంనగర్ కార్పోరేషన్‌లో విలీన గ్రామాల రికార్డులను అధికారులు బుధవారం స్వాధీనం చేసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం కార్పోరేషన్ చుట్టుపక్కల గ్రామాలను విలీనం చేసిన విషయం తెలిసిందే. దీంతో కొత్తపల్లి మండలంలోని చింతకుంట, మల్కాపూర్ లక్ష్మి పూర్‌తో పాటు కొత్తపల్లి మున్సిపాలిటీ, కరీంనగర్ రూరల్ మండలంలోని గోపాల్‌పూర్, బొమ్మకల్, దుర్శేడ్ గ్రామాలను కార్పోరేషన్‌లో విలీనం చేశారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పంచాయతీ అధికారులు కరీంనగర్ కార్పోరేషన్ అధికారులకు రికార్డులను అప్పగించారు. రికార్డుల స్వాధీనంతో పాటు లావాదేవీలు, మినిట్స్ పుస్తకాలను నిలిపివేశారు. ఆయా గ్రామాలకు ప్రత్యేకాధికారులను నియమించారు. గత పంచాయతీ కార్యాలయాలను, కార్పోరేషన్ వార్డు కార్యాలయాలకు బోర్డులను ఏర్పాటు చేశారు. ఎంపివో జగన్‌మోహన్‌రెడ్డి, కార్యదర్శులు, కారోబార్లు ఉన్నారు.

## శానిటేషన్ సరే.. కార్యాలయాల్లో శుభ్రత ఏది?

**ప్రజాపక్షం / మల్లాపూర్ :** గ్రామాల్లో ఎప్పటికప్పుడు శానిటేషన్ చేస్తూ వీధులు పరిశుభ్రంగా ఉంచాలని జిల్లా స్థాయి అధికారులు మండల స్థాయి అధికారులను ఆదేశిస్తున్నారు. కానీ గ్రామాల్లో శానిటేషన్ వ్యవస్థ సరే గాని, మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో మూత్రశాలలు పరిశుభ్రంగా లేక కంపు కొడుతున్నాయి. దీంతో మూత్ర శాలలు మరుగున పడిపోవడంతో కార్యాలయ ఆవరణలోనే సిబ్బంది మూత్ర విసర్జన ఎక్కడపడితే అక్కడ చేస్తుండడంతో కార్యాలయానికి వచ్చే మండల ప్రజలకు ముక్కున వేలేసుకునేలా చేస్తున్నారు. మండల పరిషత్ కార్యాలయంలోనే మూత్రశాలలు శుభ్రంగా లేకపోవడంతో పైన శుభ్రత లోపల అపరిశుభ్రత అనే విధంగా అధికారుల పనితీరుకు నిదర్శనంగా నిలుస్తుందని ప్రజలు వాపోతున్నారు. ఎన్నో ఏళ్లుగా కార్యాలయంలో మూత్రశాలలు లేక ఇటు సిబ్బంది అటు వచ్చి పోయే ప్రజలు ఇబ్బందులు పడుతున్న అధికారులు చోద్యం చూస్తున్నారు తప్ప వాటిని మరమ్మత్తులు చేపట్టి ఆచరణలోకి తీసుకురావడంలో పూర్తిగా విఫలం చెందుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కార్యాలయం లోనే కాకుండా ఆవరణలో కూడా మూత్ర శాలలు ఏర్పాటు చేసి ఇబ్బందులు లేకుండా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## ఎసిఎంఒ డాక్టర్ కిరణ్ రాజ్ అస్వస్థత

### పరామర్శించిన ఎఐటియుసి నాయకులు

**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** సింగరేణి ఏరియా హాస్పిటల్ ఎసిఎంఒడాక్టర్ కిరణ్ రాజ్ అస్వస్థతకు గురయ్యారని, ఆరోగ్యం బాగా లేదని తెలిసి బుధవారం గోదావరిఖని ఏరియా హాస్పిటల్ కి వెళ్లి కిరణ్ రాజ్ నుఎఐటియుసి నాయకులు పరామర్శించారు. పరామర్శించిన వారిలో ఎఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, నాయకులు మాదన మహేష్, రంగు శ్రీను, ఎస్. వెంకట్ రెడ్డి, కన్నం లక్ష్మి నారాయణ, ఏవిఎస్ ప్రకాశ్, ఏరియా హాస్పిటల్ ఎఐటియుసి ఇంచార్జ్ లు ఉన్నారు.

## చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ '1098' పై అవగాహన ఉండాలి

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 పై అవగాహన కల్గి ఉండాలని జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్ రావు తెలిపారు.బుధవారం జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్ రావు రేగడిమద్దికుంట లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్ రావు మాట్లాడుతూ, బాలల సంరక్షణ కోసం తీసుకుంటున్న చర్యలను వివరించారు. బాల్యవివాహాలు, బాల కార్మికులు, మైనర్లకు లైంగిక వేధింపులు, పిల్లలను ఇతర రకాల వేధింపులకు గురి చేస్తే 1098 నెంబర్ కు ఫోన్ చేసి ఫిర్యాదు నమోదు చేయాలని తెలిపారు. మైనర్ ప్రేమ వివాహాలు, మొబైల్ వాడకం వల్ల పిల్లలకు జరుగుతున్న నష్టాలను వివరిస్తూ చిన్నతనం నుండి పుస్తక పఠనం వంటి మంచి అలవాట్లు అలవర్చుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు ,విద్యార్థిని విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి అమ్ముతున్న ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు

### 30 గ్రాముల గంజాయి, బైక్, మొబైల్ ఫోన్ స్వాధీనం

**ప్రజాపక్షం/ రామగిరి :** రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో గల పోచమ్మ గుడి వద్ద గంజాయి అమ్ముతుండగా పట్టుకొని ముగ్గురు వ్యక్తులపై కేసునమోదు చేసినట్లు రామగిరి ఎస్సై పి. చంద్రకుమార్ బుధవారం తెలిపారు. కలవచర్ల గ్రామంలో గల గుడి వద్ద కలవచర్ల గ్రామానికి చెందిన చిప్పకుర్తి అజిత్ అనునతుడు పెద్దపల్లి నుండి వచ్చిన పెంచాల సాయికృష్ణ r/o పెద్దపల్లి,దేవర్నేని సుమంత్ గ్రామం: కొదురుపాక, సుల్తానాబాద్ అను వారిద్దరికీ గంజాయి అమ్ముతుండగా పెంచాల సాయి కృష్ణ మరియు దేవరనేని సుమంత్ ఇద్దరు పట్టుబడగా కలవచర్ల గ్రామానికి చెందిన చిప్పకుర్తి అజిత్ పోలీసులను చూసి పారిపోయినాడు. ఇట్టి సంఘటనపై ముగ్గురిపై కేసు నమోదు చేసి వారి వద్ద నుండి 30 గ్రాముల గంజాయి మరియు బైకు, మొబైల్ ఫోన్ ల స్వాధీనం చేసుకోని కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ చంద్రకుమార్ తెలిపారు.

# వ్యవసాయ భూముల్లో మట్టి నమూనాలు సేకరణ

**ప్రజాపక్షం/వాజేడు** : వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతుల సాగు భూముల్లో మట్టి నమూనాలు సేకరించి భూసార పరీక్షలు నిర్వహించి అన్నదాతలకు సహాయంగా ఉండాలన్న లక్ష్యంతో రైతులు యాసంగి పంటలో ఏ పంట వేయాలో తెలుసుకోవడం కొరకు వాజేడు మండలానికి 333 మట్టి శాంపిల్స్ సేకరణ కొరకు భూసార పరీక్ష కేంద్రాలలో మట్టి పరీక్షలు చేయడానికి ప్రభుత్వం రైతు లకు అవకాశం కల్పించింది. అందులో భాగంగా జంగాలపల్లి, ప్రగల్లపల్లి గ్రామాలలో 20 మట్టి శాంపిల్స్‌ను మండల వ్యవసాయ శాఖ ఏఈఓ జాఫర్, హరీష్ బుధవారం సేకరించారు. అనంతరం మండలలో వ్యవసాయ రైతులు భూమి మట్టి పరీక్ష కోసం సంబంధిత వ్యవసాయ విస్తరణ అధి కారులను సంప్రదించాలని, లేదా రైతులు 500 గ్రాముల మట్టి శాంపిల్స్ ను ఏఇఓ లకు రైతుల వివరాలతో అందజేయాలని, ఎర్ర నేలలు, నల్ల నేలలు, సౌడు భూములు, ఏ భూములయితే ఆ భూములకు సంబంధించిన మట్టి శాంపిల్స్‌ను వేరువేరుగా సేకరించాలని, మనిషి ఆరోగ్యాన్ని తెలుసుకోవడంలో రక్త పరీక్ష ఎలా ఉపయోగపడుతుందో, నేల పోషక విలువలు గురించి తెలుసు కోవడానికి మట్టి నమూనా పరీక్ష అలా ఉపయోగపడుతుందని, నేల స్వభావం రైతుకు తెలిసి నప్పుడు దానికి తగ్గ పోషకాలను, సేంద్రియ ఎరువులను, రసాయన ఎరువులను అవసరం మేరకు వాడుకునే సౌలభ్యం రైతులకు తెలిసినప్పుడు సాగు ఖర్చును గణనీయంగా తగ్గించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.



## కొండచిలువ దాడిలో కుక్క మృతి

**ప్రజాపక్షం/నెక్కొండ** : వరంగల్ జిల్లా నెక్కొండ మండలం కేంద్రంలోని ఊర చెరువు కట్టపై చెరువు ఆవలి గ్రామం పత్తిపాక గ్రామ వాసులు చాగంటి వెంకటయ్య, దొమ్మేటి నారాయణ, లు ప్రతిరోజు ఉదయం వాకింగ్ చేస్తూ నెక్కొండ కట్టపై కి వస్తూ ఉంటారు. వీరితో పత్తిపాక గ్రామానికి చెందిన మూడు కుక్కలు సైతం వస్తూ ఉంటాయని అయితే మంగళవారం రోజు వాకింగ్కు మాతో వచ్చిన కుక్కల్లో ఒక కుక్క కనపడకుండా పోయిందని చెట్ల పొదల్లో అలికిడి విని కుక్క అక్కడే ఉంది అనుకున్నామని, కానీ మరుసటి రోజు బుధవారం ఉదయం వాకింగ్ కు వెళ్లగా చెరుకట్ట మైసమ్మ గుడి దగ్గర చనిపోయి ఉన్న కుక్క ఉంది, మాకు అనుమానం వచ్చి చూడగా చెట్ల పొదల్లో కొండచిలువ మా అలికిడి విని పారి పోయిందని నెక్కొండ పత్తిపాక మధ్యలో ఉన్న గుట్ట ఈ ప్రాంతంలో ప్రజలు సంచరించే ముందు జాగ్రత్తగా ఉండాలని కొండ చిలువ ఈ ప్రాంతంలో తిరుగు తున్నదని వెంకటయ్య, నారాయణ లు తెలిపారు. అటవీ శాఖ అధికారులు అప్రమత్తమై కొండచిలువను పట్టి తీసుకువెళ్తేప్రజలుఉపిరి పిల్చుకుంటారని వారన్నారు.

## అక్రమ నిర్మాణాలపై ఎల్‌టిఆర్ కేసులు నమోదు చేయాలి

తుడుం దెబ్బ జిల్లా ఉపాధ్యక్షులు ఎట్టి రాజబాబు



**ప్రజాపక్షం/వాజేడు** : ఏజెన్సీ ప్రాంతంలో బహుళ అంతస్తుల నిర్మాణాలపై ఎన్టీఆర్ కేసులు నమో దు చేయాలని ములుగు జిల్లా తుడుం దెబ్బ ఉపాధ్యక్షుడు ఎట్టి రాజబాబు తహసిల్దార్ శ్రీనివాస్ కు వినతి పత్రం బుధవారం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగంలో ఐదవ షెడ్యూల్ ఆదివాసీల భూభాగం కలిగిన ప్రాంతం, ఈ ప్రాంతంలో గిరిజనేతరులు భూ బదలాయింపులు నిషేధం అయినప్పటికీ ఎల్‌టిఆర్, 1/70 చట్టాలకు విరుద్ధంగా భూములను కొనుగోలు జరిపి అక్రమంగా ఎటువంటి అనుమతులు లేకుండా గిరిజనేతరులు చెరుకూరు, ధర్మ వరం, పేరూరు, వాజేడు, గ్రామాలలో నిర్మిస్తున్న షాపింగ్ కాంప్లెక్స్, బహుళ అంతస్తుల నిర్మాణాలపై తక్షణమే ఎల్‌టిఆర్ కేసులు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే అక్రమ భవనాలకు గ్రామపంచాయతీ అధికారులు ఇంటి పన్ను రసీదు, విద్యుత్ మీటరు ఇవ్వకూడదని ఆయన అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో రెవిన్యూ అధికారులు, సంబంధిత అధికారులు ఆదివాసి చట్టాలను పటిష్టంగా అమలుపరిచిన నాడే ఇటువంటి అక్రమ నిర్మాణాలు చేపట్టారని ఆయన అన్నారు. అధికారులు పక్షపాతంగా వ్యవహారించడం వలన ఆదివాసి చట్టాలకు తూట్లు పడుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

## మానేరు వాగులో అక్రమ వసుళ్లను అరికట్టాలి

**ప్రజాపక్షం/టేకుమట్ల** : టేకుమట్ల మండలంలోని మానేరులో, బుర్నపల్లి కిష్టంపేట వాగులో మట్టి రోడ్డు పోసి టోల్గేట్ పెట్టి అక్రమ వసూలు చేస్తున్నారని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్, బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు పొన్నం బుచ్చయ్య అన్నారు. ఈ సం దర్భంగా తహసిల్దార్ విజయలక్ష్మి కి వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ మానేరు లో జరుగుతున్న అక్రమ వసూళ్లను అరికట్టాలని డిమాండ్ చేశారు.

# గద్దర్‌పైన బండి వ్యాఖ్యలు సరైనవి కావు

### జిల్లా ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటి మెంబర్ మురుకుట్ల నరేందర్

**ప్రజాపక్షం/మంగపేట** : ప్రజా గాయకుడు ప్రజా యుద్ధ నౌకగా పేరుగాంచిన ప్రజా నాయకుడు గద్దర్‌పై కేంద్ర మంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలు తీవ్రంగా ఖండిస్తున్నామని జిల్లా ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ మెంబర్ మురుకుట్ల నరేందర్ అన్నారు. ఆయన బుధవారం మీడియాతో మాట్లాడుతూ గద్దర్ ప్రజానీకానికి చేసిన సేవలు వెలకట్టలేనివని, ఆయన ఏ ఒక్కరి పక్షంలో లేకుండా అన్ని కులాలకు సంబంధించి అన్ని పార్టీలకు సంబంధించి ఆయన ఒక ప్రజా గాయకుడిగా పేరొందిన వ్యక్తి తెలంగాణ రాష్ట్ర సాధనకు కృషిచేసిన వ్యక్తి గద్దర్ ఆయన ఒక విప్లవ స్పూర్తి ఆయన మాటలతో ఆటలతో పాటలతో డప్పు చిందులతో తెలంగాణ విప్లవ స్పూర్తిని నింపిన వ్యక్తి గద్దర్ ఆయన సేవలను గుర్తించి తెలంగాణ ప్రభుత్వం గద్దర్ పేరు మీదనే అవార్డులను ప్రధానం చేస్తున్న విషయం అందరికి తెలిసిందే అలాంటి గొప్ప వ్యక్తికి పద్మశ్రీ అవార్డు కేంద్ర ప్రభుత్వ ఎందుకు ఇవ్వడం లేదా యావత్ ప్రజానీకం అందరూ ఆలోచించాలి కేంద్ర మంత్రి బండి సంజయ్ చేసిన మాటలు కరెక్ట్ కాదని వ్యక్తిగత కక్షతో అక్కసుతో బిజెపి పార్టీ ఒక కళాకారుడికి దక్కాల్సిన గౌరవాన్ని ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కేవలం పార్టీ అనే ముసుగులో గద్దర్‌ను అవమానించడం సరైందని కాదని అన్నారు. ఆయన మాట్లాడిన మాటలను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలంగాణ రాష్ట్రం కావాలని అన్ని పార్టీలను అన్ని కులాలను అన్ని సంఘాల నాయకులను ఏకతాటిపైకి తెచ్చి రాష్ట్రం అంతా కాలినడకన నడిచిన రోజులు సైతం గుర్తు ఉన్నాయని అన్నారు. రాష్ట్రానికి గద్దర్ చేసిన సేవలు వెలకట్టలేనివని కొనియాడారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ గద్దర్‌పైన చేసిన వ్యాఖ్యలు సరికావని వాటిని వెనక్కు తీసుకోవాలని, ఆయనపై ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కేసు నమోదు చేసి కేంద్ర మంత్రి పదవి నుండి తొలగించాలని నరేందర్ డిమాండ్ చేశారు.



## సిఐటియు డైరీ క్యాలెండర్ ఆవిష్కరణ

**ప్రజాపక్షం/గణపురం** : గణపురం మండలంలోని కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్టులో యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయ్ యూనియన్ సిఐటియు డైరీ క్యాలెండర్ ను బుధవారం కెటిపిపి సిఈ ప్రకాష్ ఆవిష్కరించారు. భూపాలపల్లి జిల్లా సిఐటియు అధ్యక్షులు బంధు సాయిలు, కార్యదర్శి రమేష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలువేరు మల్లయ్య, బ్రాంచ్ సిఐటియు అధ్యక్షులు ఇనుగాల కుమార్, రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ కొడపాక కిరణ్, తుండ్ల సురేష్,బ్రాంచ్ ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి కృష్ణమూర్తి,సురేష్ మారపల్లి భూమయ్య,నారాయణ, అనిల్ పాల్గొన్నారు.

## ఆర్టిసన్ మానేటి నాగరాజు కుటుంబానికి అండగా ఉంటాం

### కేటీపిపి చీఫ్ ఇంజనీర్ ప్రకాష్

**ప్రజాపక్షం/గణపురం** : గణపురం మండలంలోని చెల్పూర్ గ్రామానికి చెందిన ఆర్టిసన్ మానేటి నాగరాజు కుటుంబానికి అండగా ఉంటామని కేటీపిపి చీఫ్ ఇంజనీర్ ప్రకాష్ అన్నారు. కేటీపిపి సర్వీస్ బిల్డింగ్ లో ఇటీవల అకాల మృతి చెందిన ఆర్టిసన్ కార్మికుడు మానేటి నాగరాజు సంతాప సభ ఆర్టిసన్ కార్మికులు నిర్వహించగా ఈ సంతాప సభలో చీఫ్ ఇంజనీర్ ప్రకాష్ నాగరాజు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆర్టిసన్ కార్మికుడు నాగరాజు అతి చిన్న వయసులో అకాల మృతి చెందడం బాధాకరమని అతని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి ని తెలిపారు. ఆర్టిసన్ కార్మికులకు కేటీపిపి లో నిర్వహిస్తున్న అక్యూపేషనల్ హెల్త్ చెక్ అప్ ను అందరూ సద్వినియోగం చేసుకోవాలని, హెల్త్ విషయాల్లో జాగ్రతగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఎస్.ఈలు, డిఈలు ఇంజనీర్ అసోసియేషన్ నాయకులు, వివద ట్రేడ్ యూని యన్ నాయకులు, ఓఅండ్ఎమ్ ఆర్టిసన్ కార్మికులు, ఆర్టిసన్ జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ సమస్యలు వెంటనే పరిష్కరించాలి

**ప్రజాపక్షం/టేకుమట్ల** : ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో పూల రవీందర్ కు ఓటు వేసి గెలిపిం చాలని ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పర్వత రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఎన్నికలలో భాగంగా టేకుమట్ల మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో పూల రవీందర్ తరపున ప్రచారం చేశారు. ఆయన మాట్లాడుతూ, రాష్ట్రం లో విద్యాశాఖలో ఉన్న పెండింగ్ సమస్యలన్నీ పరిష్కరించాలని కోరారు. కేజీబీవీ పాఠశాలలో ఉన్న సమస్యలు ఆర్థిక సంబంధంలేని సమ్మె కాలంలో వారికి ఇచ్చిన హామీలు, మోడల్ స్కూల్ టీచర్లకు జీరో వన్ జీరో పద్దు కింద వేతనాలు మంజూరు చేయాలని, పెండింగ్ డీఏలు విడుదల చేసి వచ్చే మార్చి లోగ పిఆర్సి 317 జీవో ద్వారా బదిలీ పొందిన ఉపాధ్యాయులందరినీ వారి సొంత జిల్లాలకు బదిలీ చేయాలని వారు కోరారు. ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు ఎమ్మెల్సీ ఓటు హక్కును కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఎం ఎస్‌టిపి రాష్ట్ర అధ్యక్షుడు విటల్, ఎస్ టి యు టి ఎస్ జిల్లా అధ్యక్షుడు కే.ప్రవీణ్, రాష్ట్ర అధ్యక్షులు రమేష్, మండల బాధ్యులు నేరుపాటి అంకుస్, గణేష్, విద్యా రాణి తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రజలను తప్ప దారి పట్టిస్తున్న ప్రభుత్వం

**ప్రజాపక్షం/మహాదేవపూర్:** రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాల పేరుతో ప్రజలను తప్పుదారి పట్టిస్తుందని బిజెపి మండల అధ్యక్షుడు రాంషెట్టి మనోజ్ బుధవారం ప్రకటనలో ఆరోపించారు.కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా అందిస్తున్న ఇండ్లకు ఇందిరమ్మ ఇండ్లు అంటూ పేరుపెట్టడానికి ఆలోచించడం సరికాదని తెలిపారు.రాబోవు సాథనిక సంస్థల ఎన్నికలను దృష్టిలోపెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీల ప్రకారం సంక్షేమ పథకాలు అందిస్తామంటూ ఒకే గ్రామన్ని ఎంపిక చేయడం ఎంటని ప్రశ్నించారు.నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని చెప్పి మహాదేవపూర్ మండలంలో ఒక చిన్న గ్రామంలో 116 మందిని ఎంపిక చేసి 10 మందికి మాత్రమే మంజూరి పత్రాలు ఇవ్వడం పెద్ద గ్రామాల్లో ఎందరిని ఎంపిక చేసి ఎంతమందికి మంజూరి పత్రాలు ఇస్తారో తెలియని పరిస్థితి నులకొందని తెలిపారు.సంక్షేమ పథకాల పేరుతో స్థానికసంస్థల ఎన్నికల్లో గెలవడానికి ప్రయత్నిస్తున్నారని ప్రజలను మోసం చేస్తే బిజెపి పార్టీ ప్రజలను చైతన్య పరుస్తుందని తెలిపారు. ఇప్పటికైనా ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిగా నెరవేర్చాలని లేని పక్షంలో రాష్ట్ర ప్రభుత్వ మోసాన్ని ఎండగడతామని తెలిపారు.

## కాళేశ్వరం ఆలయానికి పోటెత్తిన భక్తులు

### భక్త జన సంద్రంగా మారిన త్రివేణి తీరం

**ప్రజాపక్షం/కాళేశ్వరం** : జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాళేశ్వరం క్షేత్రానికి బుధవారం మౌని అమావాస్యను పురస్కరించుకుని భక్తులు పోటెత్తారు. క్షేత్రానికి వేకువజాము నుండే భారీగా తరలి వచ్చిన భక్తులు త్రివేణిసంగమ గోదావరిలో పుణ్యస్నానాలు ఆచరించారు. అనంతరం భక్తులు కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ క్యూలైన్లు భక్తులతో బారులు తీరి కిటకిటలాడాయి. ఆలయ పరిసరాలు భక్తులతో సందడిగా మారగా, త్రివేణి తీరం భక్త జన సందోహంగా మారాయి.

## తాటి చెట్లు నరికిన దుండగులపై చట్టరీత్య కేసులు తప్పవు

### ఎక్సైజ్ ఎస్సై షేక్ రబ్బాని

**ప్రజాపక్షం/చిట్యాల**: మండలంలోని వోడితల గ్రామ శివారులో గౌడ్ అన్నల తాటి వనములోని తాటి చెట్లను నరికిన వారిపై చట్టరీత్యా చర్యలు తప్పవని ఎక్సైజ్ ఎస్సై షేక్ రబ్బాని అన్నారు. మండలంలోని ఓడితల గ్రామ శివారులోని తాటి వనంలో దుండగులు 10 తాటి చెట్లను నరికివే శారని ఒడితల గౌడ సంఘం గీతన్నల ఫిర్యాదు మేరకు భూపాలపల్లి ఎక్సైజ్ ఎస్సై షేక్ రబ్బాని వారి సిబ్బందితో మంగళవారం ఒడితల గ్రామ శివారులోని తాటివానంలో సందర్శించి పరిశీలించి అనంతరం ఎస్సై రబ్బాని మాట్లాడుతూ, ఈ తాటి చెట్లను నరకడం వలన గౌడన్నలకు చాలా నష్టం జరిగిందని ఇలాంటి చెట్లను నరకడం వలన చట్టపరమైన చర్యలు తప్పవని తెలుపుతూ ఈ చెట్లను నరికిన వారిని అదుపులోకి తీసుకొని వారిపై చట్టపరమైన కేసులు నమోదు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు,ఎక్సైజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.